విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తున్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
26-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 114

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ

చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు.. మెదక్ చర్చికి వేలాదిగా భక్తుల రాక

హైదరాబాద్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు

విజయవాడలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

పులివెందుల చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న జగన్, కుటుంబ సభ్యులు

**హైదరాబాద్/ప్రభాత సూర్య :** క్రిస్మస్ వేడుకలను తెలుగు రాష్ట్రాల్లోని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి.



# వేలకోట్లు సంపాదనలో ఓ ఇద్దరు మంత్రులు

- ఆ ఇద్దరూ అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లక తప్పదు
- కొంతమంత్రి మంత్రులు భూ దందాలతో సంపాదన
- దీనిని తామే ఎప్పటికైనా బయటపెడతాం
- సిఎంగా రేవంత్ భాష పద్ధతిగా లేదు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు . వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై

- మిగతా 2వ పేజీలో



## దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి

వాజ్‌పేయ్ చొరవతోనే జాతీయ రహదారులకు మహర్దశ

రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన

వాజ్‌పేయ్ అంటే ఒక చరిత్ర...యుగపురుషుడు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

5లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం



నిందితులందరినీ పిలిచి విచారించిన సిట్

పెన్‌డ్రైవ్ డేటా ఆధారంగా ప్రశ్నల వర్షం

- మిగతా 2వ పేజీలో

## విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ప్రభుత్వం

మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం



**సిద్దిపేట,ప్రభాత సూర్య :** అనాథ విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ఈ దరిద్రపుగొట్టు ప్రభుత్వం ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్ధిపేటలో అనాథ విద్యార్థులతో మాట్లాడేందుకు హరీశ్‌రావు వెళ్లారు.

2లో



## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

బస్సు టైరు పేలి 9 మంది మృతి

చెన్నై-తిరుచ్చి జాతీయ రహదారిపై ఘటన

డివైడర్ను దాటి కార్లను ఢీకొన్న ప్రభుత్వ బస్సు

మృతుల్లో నలుగురు మహిళలు, చిన్నారి

## నగరంలో విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్‌లు

తాగి వాహనాలు నడపరాదని పోలీసుల హెచ్చరిక



**హైదరాబాద్,ప్రభాత సూర్య:** నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు ప్రారంభించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో

2లో

## ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

మావోయిస్ట్ కీలక నేత గణెళిశ్ హతం

మొత్తం నలుగురు మృతి చెందినట్లు వెల్లడి



**భువనేశ్వర్,ప్రభాత సూర్య :** ఒకొత్తగూడెం ప్రగతి మైదాన్: ఒడిశా రాష్ట్రం కంధమల్ జిల్లా అడవుల్లో బుధవారం చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో నల్లగొండ జిల్లాకు చెందిన మావోయిస్టు సీనియర్ నేత, కేంద్ర కమిటీ సభ్యుడు హన్మంతు అలియాస్ గణేశ్ ఉయికే(69) మృతిచెందారు. కంధమల్-గంజామ్ జిల్లాల సరిహద్దు

## తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం

నీటి ప్రాజెక్టులపై అధ్యయనం కోసం ప్రత్యేక కమిటీ

ప్రాజెక్టులను సందర్శించనున్న కమిటీ సభ్యులు

అసెంబ్లీలో నీటి కేటాయింపులపై చర్చకు సిద్ధమని ప్రకటన

**హైదరాబాద్,ప్రభాత సూర్య :**తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో నీటి ప్రాజెక్టులపై అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక కమిటీ వేసి ప్రాజెక్టులను సందర్శించనున్నారు టీబీజేపీ నేతలు. తెలంగాణ అసెంబ్లీలో నీటి కేటాయింపులపై చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు.

## హెచ్‌ఎంసీలో జోన్లు, సర్కిళ్లు పెంపు... తుది నోటిఫికేషన్ విడుదల

- జీహెచ్‌ఎంసీలో 150 నుంచి 300కి పెరిగిన వార్డులు
- వార్డుల పునర్విభజనపై తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల
- పరిధిలోకి 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం
- ప్రజల అభ్యంతరాలతో 30కి పైగా వార్డుల పేర్ల మార్పు
- త్వరలో 300 వార్డులకు ఎన్నికలు నిర్వహణకు మార్గం సుగమం



హైదరాబాద్: హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జీహెచ్‌ఎంసీ) స్వరూపం సమూలంగా మారిపోయింది. నగర పాలనలో కీలకమైన వార్డుల పునర్విభజన ప్రక్రియకు తెలంగాణ ప్రభుత్వం తుది ఆమోదముద్ర వేసింది. ప్రస్తుతం ఉన్న 150 వార్డుల సంఖ్యను 300కి పెంచుతూ పురపాలక పరిపాలన,

2లో

## 370 రద్దుతో కాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు

- గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలు
- లక్నో గోమతీ నదీ తీరంలో ప్రేరణాస్థల్ ప్రారంభం
- జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

**లక్నో,ప్రభాత సూర్య :** ఆర్టికల్ 370 రద్దుతో శ్యామ్‌ప్రసాద్ కల సాకారం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు చేశామని చెప్పారు. గురువారం



## తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ

ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి చుట్టూ శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. 'శాంతి, ప్రేమ, సోదరభావం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం సాగింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ ఆరాధనకు తెలుగు రాష్ట్రాల్లోని పలు చర్చిలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. పులివెందుల చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్ తన కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సతీమణి భారతి, తల్లి విజయమ్మ ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే మెదక్ చర్చిలో ఏటా ప్రత్యేక ప్రార్థనలు జరుగతాయి. గురువారం ఉదయం నిర్వహించిన మొదటి ఆరాధనకు చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసి పోవడంతో బయట ప్రాంగణంలో కూడా భక్తులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇందుకు అనుగుణంగా చర్చిల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. చర్చి ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు. చర్చి ప్రధాన ద్వారాలను విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చర్చిల ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ భక్తులను ఆకట్టుకున్నాయి. మెదక్‌లోని ప్రసిద్ధ సీఎస్ఐ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. చర్చి చుట్టూ శిలువ ఊరేగింపు, ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలు ఆరంభించారు. మొదటి ఆరాధనకు భక్తులు భారీగా పాల్గొన్నారు. దైవ సందేశాన్ని ఇన్‌చార్జి బిషప్ రెవరెండ్ రూబిన్ మార్క్ వినిపించారు. ఆయన ప్రసంగంలో ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు. ప్రేమ, క్షమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు. సమాజంలో పెరుగుతున్న ద్వేషం, అసహనం మధ్య క్రిస్మస్ పండుగ మనకు శాంతి మార్గాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఇకపోతే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేడుకలు వైభవంగా సాగాయి. విజయవాడ గుణదల మేరీమాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ రంగు రంగుల విద్యుత్ కాంతులతో చర్చి ప్రాంగణం శోభాయమానంగా ఉంది. క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. చర్చిలన్నీ విద్యుత్ దీపాలతో అలంకరించి, ప్రత్యేక ప్రార్థనలతో సందడిగా మారాయి. ఈ వేడుకలు జిల్లాలో శాంతి, సంతోష వాతావరణాన్ని తీసుకువస్తాయని క్రైస్తవులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చర్చి లోపల కూడా ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. ఏసు క్రీస్తు జన్మ

ఘట్టాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. పండుగ వాతావరణంలో పిల్లల సందడి చర్చికి మరింత శోభను తీసుకువచ్చింది. పేదలకు ఆహార పంపిణీ, అవసరమైన వారికి సహాయం వంటి సేవా కార్యక్రమాలను కూడా చర్చి ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. సికింద్రాబాద్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. భారీగా క్రైస్తవులు తరలి రావడంతో భద్రతా ఏర్పాట్లను కూడా కట్టుదిట్టం చేశారు. చర్చి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వచ్ఛంద సేవకులు సహాయం అందించారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. సిటీలోని పలు చారిత్రాత్మక చర్చ్‌లలో క్రిస్టియన్స్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. క్రైస్తవుల రాకతో మియపూర్ కల్వరి టెంపుల్ కిటకిటలాడింది. కల్వరి టెంపుల్‌లో ఈ ఒక్కరోజే 5 లక్షల మందికి పైగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు.

### విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ప్రభుత్వం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంపై విమర్శలు వర్షం గుప్పించారు. గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల విద్యార్థుల మెస్ బిల్లులు, కాస్మటిక్ చార్జీలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. రేవంత్ సర్కారు కమిషన్ల సర్కారు అని, కమిషన్‌లు లేకుండా ఏ పనీ చేయడం లేదని ఆరోపించారు. విద్యార్థులు కమిషన్‌లు ఇచ్చుకోలేరు కాబట్టే మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు పెండింగ్‌లో పెట్టినట్టున్నరని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలను వెంటనే చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సీఎం గ్రీన్ ఛానెల్ పెట్టి విద్యార్థులకు బిల్లులు ఇప్పిస్త అన్నడని, కానీ ఇంతవరకు బిల్లు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతయని, చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు సకాలంలో బిల్లులు ఇవ్వకపోతే తోలు వలుస్తా, తోడ్కలు తీస్తా అని రేవంత్‌రెడ్డి గొప్పలు మాట్లాడిండని, అయినా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. 'నువ్వే ముఖ్యమంత్రివి, నువ్వే విద్యాశాఖ మంత్రివి.. అయినా మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నయ్. మరె ఇప్పుడు ఎవరి తోడ్కలు తియ్యాలె..?' అని ప్రశ్నించారు. చిల్లర మాటలు మాట్లాడుతూ విద్యార్థులకు సరిగా భోజనం పెట్టని సీఎం రేవంత్‌రెడ్డిని చెట్టుకు కట్టేసి, లాగులో తొండలు జొరగొట్టాలని హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తోడ్కలు తీసే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. కేసీఆర్ గంట ప్రెస్ మీట్ పెడితే.. సీఎంకు, కాంగ్రెస్ నేతలకు లాగులు తడుస్తున్నయని ఎద్దేవా చేశారు.

## నగరంలో విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్‌లు

ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. బుధవారం ప్రారంభమైన ఈ తనిఖీలు డిసెంబర్ 31వ తేదీ వరకు కొనసాగనున్నాయి. వరుసగా రెండోరోజూ తనిఖీలు చేపట్టారు. ఓఆర్ఆర్‌పైనా తనిఖీలకు సిద్ధమయ్యారు. నగరంలో 120 ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు ఉంటాయని హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. బుధవారమే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో 304 మందిని పట్టుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 304 మంది వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో నగర వాసులకు పలు సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, పది వేల రూపాయల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం పబ్‌లకు




వెళ్లే వారు తమ డ్రైవర్లను వెంట తీసుకెళ్లాలని కమిషనర్ తెలిపారు. లేదంటే క్యాబ్ బుక్ చేసుకుని ప్రయాణించాలని సూచించారు. సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా సెలబ్రేషన్స్ చేసుకోవాలని పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## హెచ్ఎంసీలో జోన్లు, సర్కిళ్లు పెంపు...
# తుది నోటిఫికేషన్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పట్టణాభివృద్ధి శాఖ గురువారం తుది గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. నగర శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో ఈ విస్తరణ అనివార్యమైంది. ఈ నిర్ణయంతో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు జీహెచ్ఎంసీ పరిధి విస్తరించింది. రాబోయే 2026-27 జాతీయ జనాభా గణనను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది డిసెంబర్ 31 నాటికి పరిపాలనా సరిహద్దులను ఖరారు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. ఈ గడువును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వార్డుల పునర్విభజన ప్రక్రియను వేగంగా పూర్తి చేసింది. ఏకీకృత పాలన, పన్నుల విధానం, మెరుగైన పౌర సేవలు అందించే లక్ష్యంతో "తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్" (%ుజఖ=%) ఏర్పాటులో భాగంగా ఈ విస్తరణ చేపట్టారు. ఈ విలీనంతో జీహెచ్ఎంసీ విస్తీర్ణం సుమారు 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2,050 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. జనాభా కూడా 1.34 కోట్లకు చేరనుంది. దీంతో జీహెచ్ఎంసీ దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించనుంది.

#### అభ్యంతరాల స్వీకరణ, న్యాయపరమైన చిక్కులు

డిసెంబర్ 9న ప్రభుత్వం 300 వార్డులతో ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసి, ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు ఆహ్వానించింది. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌరుల నుంచి రికార్డు స్థాయిలో 5,945 అభ్యంతరాలు అందాయి. వీటిని పరిశీలించిన సాంకేతిక కమిటీ, పలు కీలక మార్పులకు సిఫార్సు చేసింది. ముఖ్యంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు 'బాగ్ అంబర్‌పేట్', 'వనస్థలిపురం', 'మోండా మార్కెట్' వంటి చారిత్రక పేర్లను పునరుద్ధరించారు. కొన్ని చోట్ల సహజ సరిహద్దులైన నాలాలు, ప్రధాన రహదారులను పరిగణనలోకి తీసుకుని వార్డుల సరిహద్దులను సవరించారు. అయితే, ఈ ప్రక్రియను హడావుడిగా, అశాస్త్రీయంగా నిర్వహిస్తున్నారని, తమ ప్రాంతాలను అన్యాయంగా విభజించారని ఆరోపిస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లను విచారించిన ఉన్నత న్యాయస్థానం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243%+% ప్రకారం ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యాక న్యాయస్థానాల జోక్యం పరిమితంగా ఉంటుందని స్పష్టం చేసింది. పునర్విభజన ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు నిరాకరించడంతో ప్రభుత్వానికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి.

#### ప్రతిపక్షాల విమర్శలు, భవిష్యత్ కార్యాచరణ

ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రక్రియపై బీఆర్ఎస్, ఏఐఎంఐఎం, బీజేపీ వంటి ప్రతిపక్షాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశాయి. ఇది పూర్తిగా ఏకపక్ష, అప్రజాస్వామిక నిర్ణయమని, రాజకీయ లబ్ధి కోసమే తమకు పట్టున్న ప్రాంతాలను విడగొట్టేలా "గెర్రీమాండరింగ్" చేశారని ఆరోపించాయి. తాజా గెజిట్ నోటిఫికేషన్‌తో వార్డుల సరిహద్దులు ఖరారయ్యాయి. తదుపరి దశలో రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్తగా ఏర్పడిన 300 వార్డులకు ఓటర్ల జాబితాను కేటాయించే ప్రక్రియను ప్రారంభిస్తుంది. పరిపాలనా సౌలభ్యం కోసం ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కి, 30 సర్కిళ్లను 60కి పెంచే అవకాశం ఉంది. 2026 ఫిబ్రవరిలో ప్రస్తుత పాలకమండలి పదవీకాలం ముగియనుండటంతో, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలు 300 వార్డులకు జరగనున్నాయి.

## తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం

కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కేంద్ర ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై కమలం పార్టీ నేతలు షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని కాషాయ పార్టీ నేతలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటీపీ రాజాకీయాలు తెలంగాణలో చెల్లదంటూ స్పష్టం చేశారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంపై నెపం పెడుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో కృష్ణా జలాల్లో 299 టీఎంసీల నీటి కోసం ఒప్పందం చేసింది ఎవరనీ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు కమలం పార్టీ నేతలు. తెలంగాణకు నీటి వాటాలో అన్యాయం చేసింది కేసీఆరేనని ఆరోపిస్తున్నారు. ఇన్నాళ్లు ఫాంహౌస్‌లో ఉన్న కేసీఆర్ ఇప్పుడు బయటకు వచ్చి ఓటీపీ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఇప్పుడు తెలంగాణకు సరైన నీటి వాటా తీసుకురావడంలో విఫలం అవుతోందని మండిపడ్డారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా గతంలో కృష్ణా నీటిని తరలించుకు పోతుంటే కాంగ్రెస్ నేతలు ఎందుకు నోరు మెదపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఇదే అంశంపై తమ వాదనను బలంగా వినిపిస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఇప్పటికే నీటి వాటాలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని బీజేపీ నేతలు ప్రస్తావించారు. రాబోయే రోజుల్లో తెలంగాణకు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అన్యాయంపై సమగ్ర సమాచారం అందిస్తామని బీజేపీ నేతలు హెచ్చరించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్,పభాత సూర్య :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులందరినీ సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ప్రణీత్‌రావు, భుజంగరావు, రాధాకిషన్‌రావు, తిరుపతన్నలను పిలిచిన సిట్.. వారిని విచారించింది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ గురువారంతో ముగియనుండటంతో అందిరితో కలిపి దర్యాప్తు చేస్తోంది సిట్. అందులోభాగంగా ఇప్పటికే సిట్ అధికారి రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా సిట్ ఆఫీసుకు చేరుకున్నారు. ప్రభాకర్ రావు 14 రోజుల విచారణ ముగియనుండగా.. శుక్రవారం 10 గంటలకు పోలీస్ కస్టడీ నుంచి విడుదల కానున్నారు. అయితే.. 14 రోజుల కస్టడీలో ప్రభాకర్‌రావు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అనేక ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానం చెప్పనట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి పెన్ డ్రైవ్‌ను సిట్ అధికారులు కీలక ఆధారంగా భావించారు. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన కాలంలో పెన్ డ్రైవ్‌లో ట్యాపింగ్ వివరాలు స్టోర్ చేసినట్లు సిట్ గుర్తించింది. ఈ పెన్ డ్రైవ్ డేటాను ప్రభాకర్ రావు ముందు పెట్టి మరీ విచారించింది సిట్. అయితే 6 వేల ఫోన్ నెంబర్లు ఉన్నప్పటికీ పెన్‌డ్రైవ్‌పై ప్రభాకర్ రావు ఎలాంటి జవాబు ఇవ్వనట్లు సమాచారం.

## ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణెళిశ్ ఉయికే ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆయనపై రూ.1.10 కోట్ల రివార్డు కూడా ఉందని తెలిపారు. హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పు÷-లలెంల గ్రామం అని అధికారులు తెలిపారు. మరోవైపు ఘటనాస్థలిలో ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోంది. పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో గణెళిష్ మొదటివారు. ఆయన 1961లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చె÷-లలెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. చండూరులో పదోతరగతి, ఇంటర్, డిగ్రీ నల్గొండలో చేస్తూ రాడికల్ యూనియన్‌లో పనిచేశారు. 45 ఏళ్ల క్రితం ఏచూరి శ్రీనివాస్ హత్యలో ఆయన కీలకపాత్ర పోషించారు. అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లి నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన ఇంటివైపు చూడలేదు. ఆయన అమ్మ, నాన్న చనిపోయినప్పుడు కూడా రాలేదు. మండల కమిటీ నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి నేతగా ఎదిగి మూడు రాష్ట్రాలకు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇటీవలి కాలంగా ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్నారని సమాచారం.

## 370 రద్దుతో కాశ్మీర్‌లో
## భారత రాజ్యాంగం అమలు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గోమతీ నది ఒడ్డున నిర్మించిన రాష్ట్ర ప్రేరణా స్థల్‌ను జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. 'కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తి చేశాం అన్నారు. గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలుచేశారు. వాజ్‌పేయి హయాంలోనే గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి బీజం పడింది. 2014 నుంచి గ్రామాల్లో 4 లక్షల కి.మీ. రోడ్ల నిర్మాణం జరిగింది. దేశంలో ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం మరింత పుంజుకుంది. వాజ్‌పేయి హయాంలోనే ఢిల్లీ మెట్రో ప్రారంభమైంది. భవిష్యత్‌లో అతిపెద్ద మొబైల్ ఫోన్ల ఉత్పత్తి దేశంగా భారత్ మారనుందని అన్నారు. అందరి కృషితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుంది. లక్నోలో అతిపెద్ద డిఫెన్స్ కారిడార్ ఉంది. బ్రహ్మోస్ క్షిపణులు లక్నోలోనే తయారవుతున్నాయని అంటూ... మన బ్రహ్మోస్ క్షిపణుల సామర్థ్యం ప్రపంచమంతా చూసిందని అన్నారు. మొబైల్, ఇంటర్నెట్ వినియోగించే దేశాల్లో భారత్‌దే అగ్రస్థానం' అని అన్నారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

చెన్నై: చెన్నై-తిరుచ్చి జాతీయ రహదారిపై బుధవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. తిరుచ్చి నుంచి చెన్నై వెళ్తున్న తమిళనాడు స్టేట్ ఎక్స్ప్రెస్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ బస్సు టైరు పేలడంతో జరిగిన ఈ ప్రమాదంలో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. పోలీసుల కథనం ప్రకారం.. కడలూరు జిల్లా ఎళుత్తూరు సమీపంలో బస్సు ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా ముందు టైరు పేలిపోయింది. దీంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు ఒక్కసారిగా సెంట్రల్ డివైడర్ను ఢీకొట్టి, అవతలి వైపు రోడ్డుపైకి దూసుకెళ్లింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న రెండు కార్లను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు రెండు కార్లు ఆనవాలు లేకుండా నుజ్జునుజ్జయ్యాయి. కార్లలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతూ మరో ఇద్దరు ప్రాణాలు విడిచారు. మృతుల్లో కరూరుకు చెందిన ప్రముఖ బంగారు వ్యాపారి రాజరత్నం (69), ఆయన భార్య రాజేశ్వరి (57), డ్రైవర్ జయకుమార్ ఉన్నారు. మరో కారులో ప్రయాణిస్తున్న పుదుక్కోట్టై వాసులు ముబారక్, తాజ్ బిర్కా, సిరాజుద్దీన్ కూడా ఈ ప్రమాదంలో మరణించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. వాహనాల శిథిలాల మధ్య చిక్కుకున్న మృతదేహాలను వెలికితీయడం అధికారులకు కష్టతరంగా మారింది. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి, గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించింది.

## వేలకోట్లు సంపాదనలో ఓ ఇద్దరు మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంతమంది మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరైంది కాదన్నారు. ఇకపోతే ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు మాట్లాడే ముందు జాగ్రతగా ఉండాలని.. అంతేకానీ ఇలా దిగజారి మాట్లాడితే ఆ పదవికి ఉన్న గౌరవం తగ్గుతుందని బండి సంజయ్ హితవు పలికారు. మాజీ సీఎంపై రేవంత్ రెడ్డి వాడిన భాషమీదే తెలంగాణలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోందన్నారు. నీటి వాటాల అంశంలో తప్పు చేసిందే కేసీఆర్ అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్‌లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగిందని.. నీటి పంపకాల అంశంలో అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలను ఓ ఐఏఎస్ అధికారి ట్వీట్ చేశారని గుర్తుచేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్లే ఇందంతా జరిగిందని విమర్శించారు. అనేకసార్లు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ తప్పించుకున్నారన్నారు. కేసీఆర్‌ను రేవంత్ తిట్టడం వెనక సింపతీ పెంచే కుట్ర దాగుందని.. కానీ ఇందుకోసం మరీ ఇంత జుగుప్సాకరమైన భాష అవసరం లేదన్నారు. తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమని బండి ధ్వజమెత్తారు. కేసీఆర్ శని కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారని కామెంట్స్ చేశారు. కాళేశ్వరం స్కామ్ నుంచి తప్పించుకోవడానికే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని కొత్తగా తెరమీదకు తెచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు పథకాల అమలుపై ప్రజలు నిలదీస్తారని కేసీఆర్ కొత్త అంశాలను తెరపైకి తెచ్చేవారని.. ఇప్పుడు రేవంత్ సైతం అదే డ్రామా ఆడుతున్నారని కేంద్రమంత్రి విమర్శించారు. కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు మాజీ సీఎం కేసీఆర్‌కు లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దృష్టి మళ్లించడానికి కృష్ణా జలాల అంశం కేసీఆర్ లేవనెత్తుతున్నారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించా అని చెప్పారు. ఇక కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని బండి సంజయ్ తప్పుబట్టారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్ మాట్లాడిని భాష సరికాదన్నారు. సీఎం తన భాషపై పునరాలోచన చేయాలి.



## డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయాలంటూ 27 పెద్ద ఎత్తున ధర్నా,నిరసన కార్యక్రమం..

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్25:** మెదక్ జిల్లా నర్సాపూర్ లో డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన నిరుపేదలకు వెంటనే పంపిణీ చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇప్పటివరకు అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్కప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.కావున వెంటనే అర్హులైన ప్రతి నిరుపేదకు డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27 నిరసన,ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అర్హులైన నిరుపేదలందరూ అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కోరారు.

## క్రీస్తు బోధనలు సమాజానికి మార్గదర్శకం



### సర్పంచ్ ఎలికట్టి భరత్



**వేములపల్లి ప్రభాత సూర్య న్యూస్ డిసెంబర్ 25:** క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని నల్గొండ జిల్లా వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలికట్టి భరత్ అన్నారు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా గురువారం లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని తాళ్ల గడ్డ ఎరకలగుట్ట లక్ష్మీదేవిగూడెం పలు కాలనీలలో ఉన్నటువంటి చర్చిలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అందించినటువంటి క్రిస్టమస్ కేక్ లను పంపిణీ చేసి క్రైస్తవులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ ఎలికట్టి భరత్ మాట్లాడుతూ అన్ని మతాలు, వర్గాలు ఐక్యంగా ఉండాలనే సందేశాన్ని క్రిస్టమస్ పర్వదినం ఇస్తుందని నిన్ను నువ్వు ప్రేమించినట్టుగానే పొరుగు వారిని కూడా ప్రేమించమని క్రీస్తు బోధనలో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని పేర్కొన్నారు అన్ని మతాల సారాంశం మానవత్వమేమని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా అందిస్తుందని తెలిపారు ఇతరుల పట్ల ప్రేమ సహనం శాంతి సేవా భావం వంటి గొప్ప గుణాలను ఆదరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంటా స్వాతి నరసయ్య వార్డు మెంబర్లు. సందీప్, జగన్, పాస్టర్ అవిరెండ్ల రమేష్ , లింగయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు , జానకి రెడ్డి, ముత్యాల లింగమ్మ, పల్లా శేఖర్, పేరపాక రాంబాబు, పేరాపాక కృష్ణ స్వర్ణ,పేరపాక నాగయ్య బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు,

## ఆమనగల్లులో ప్రభుత్వ భూమి అక్రమ కబ్జాలపై రెవెన్యూ దాడి

### రాళ్ల కంచెలు తొలగించి భూమి స్వాధీనం

తహసీల్దార్ హెమలత హెచ్చరిక ప్రభుత్వ భూమి రక్షణకు కఠిన చర్యలు



**వేములపల్లి ప్రభాత సూర్య న్యూస్ డిసెంబర్ 25:** వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామంలో సర్వే నెంబర్%-%1లో కొంతమంది వ్యక్తులు అక్రమంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రాళ్లతో కంచెలు ఏర్పాటు చేసిన ఘటనపై రెవెన్యూ అధికారులు కఠినంగా స్పందించారు, గురువారం ఉదయం విషయం తెలుసుకున్న వేములపల్లి తహసీల్దార్ హేమలత స్వయంగా సంఘటన స్థలాన్ని సందర్శించి అక్రమ కబ్జాలపై విచారణ చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన రాళ్ల కంచెలను పూర్తిగా తొలగించి భూమిని స్వాధీనం చేసుకున్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు, ప్రభుత్వ భూమిని కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని స్పష్టం చేశారు, ఈ చర్యలతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేయగా, బాధితుడు దేశబోయిన వెంకటయ్య మాట్లాడుతూ ఆ ప్రాంతంలో పూర్వం నుండి తమ తెలగ కుటుంబాలు శవాల ఖననం కోసం, బొందల గడ్డగా ఉపయోగిస్తుండగా ఇటీవల సర్వే నెంబర్%-%1లో చాలామంది భూమిని అన్యాక్రాంతం చేసి గడ్డివాములు ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ వాటిని కూడా వెంటనే తొలగించి ప్రభుత్వ భూమిని పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

## ముచ్చర్ల సర్పంచి యాదగిరికి ఘన సన్మానం..



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్25:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ముచ్చర్ల గ్రామపంచాయతీ సర్పంచిగా బేగరీ యాదగిరి గెలుపొందిన సందర్భంగా సర్పంచి యాదగిరిని గురువారం తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి నర్సాపూర్ అధ్యక్షుడు మీనం పల్లి శ్రీశైలం మాట్లాడుతూ యాదగిరి పై నమ్మకం తో రెండవ సారి ముచ్చర్ల గ్రామానికి సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచి యాదగిరి మాట్లాడుతూ తనమీద నమ్మకంతో తనను ముచ్చర్ల గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు, యువకులకు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు.రెండవ సారి సర్పంచిగా గెలవడంతో ఇంకా నా పై బాధ్యత పెరిగిందన్నారు.కావున ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కావున గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు కు కృషి చేస్తా అన్నారు.పెన్షన్లు రానివారికి పెన్షన్ ఇప్పించడం లాంటి కార్యక్రమాలు చేపడతామన్నారు.అదేవిధంగా నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాల కల్పన కోసం కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం,వార్డు సభ్యులు శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందడి భక్తిశ్రద్ధలతో వేడుకలు....

### చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు ఆకట్టుకున్న శాంతాక్లాజు క్రిస్మస్ ట్రీ వద్ద సెల్ఫీలు దిగిన చిన్నారులు





**మియాపూర్ ప్రభాత సూర్య :** నగరంలో క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. సికింద్రాబాద్ లోని సెయింట్ మేరీస్ చర్చి, తదితర చర్చిలు రంగురంగుల విద్యుద్దీపాలతో కళకళలాడాయి. క్రిస్మస్ తాత బహుమతులు, పలు చోట్ల కేక్ కట్ చేసి సందడి చేశారు. క్రిస్మస్ ట్రీలు, శాంతా క్లాజ్లు ఆకట్టుకున్నాయి. మియాపూర్ లోని కల్వరీ టెంపుల్ భక్తులతో కిటకిటలాడింది. 4లక్షలకు పైగా భక్తులు పలు ప్రాంతాల వేడుకలునుంచి విచ్చేసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రత్యేకంగా క్రీస్తు గీతాలాపనలు చేశారు. క్రిస్మస్ ట్రీ వద్ద భక్తులు పిల్లలతో కలిసి సెల్ఫీలు దిగి సందడి చేశారు. ఈ సందర్భంగా బిషప్ నెహేమియా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## మాజీ ప్రధాని వాజ్పేయి... నేటి తరానికి ఆదర్శం

### భాజపా చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కదారి కల్పన యాదవ్

**చౌటుప్పల్.డిసెంబర్ 25.ప్రభాత సూర్య:** మాజీ ప్రధాని వాజ్పేయి నేటి యువతరానికి ఆదర్శమని భాజపా మున్సిపల్ అధ్యక్షురాలు కదారి కల్పన యాదవ్ అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు భాజపా పార్టీ ఆఫీసు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భాజాప నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షురాలు కదారి కల్పన యాదవ్ మాట్లాడుతూ... అటల్ బిహారి వాజ్పేయి ఎన్నో సంస్కరణలు దేశానికి అందించి గొప్ప రాజనీతి యోగ్యత చాటుకున్నారన్నారు. దేశానికి ఆయన ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చి దేశాభివృద్ధికి పాటుపడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కదారి కల్పనా యాదవ్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, చౌటుప్పల మండల కమిటీ ఉపాధ్యక్షులు పర్నే శ్రీను రెడ్డి,మున్సిపల్ మాజీ ప్రధాన కార్యదర్శి కదారి ఐలయ్య యాదవ్, తూర్పునూరి నరసింహ గౌడ్, 29వ,బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి,30వ బూత్ అధ్యక్షులు బత్తుల మహేష్ గౌడ్,ఎర్రగోని సత్యనారాయణ,వెంకట్ రెడ్డి,బొడ్డు మల్లేశం, యాదయ్య,ముత్తయ్య, కొంతం స్వామి,నన్నూరి కార్తీక్ రెడ్డి,కళ్యాణ్ రెడ్డి, పర్నే శివారెడ్డి,పర్నే భరత్ రెడ్డి,బాతరాజు లింగస్వామి,బి.గణేష్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ సంబురాలు




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 25:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కాసాల, కొన్యాల, దౌల్తాబాద్, ముచ్చర్ల, రెడ్డిపాలం, తదితర గ్రామాలలో ఘనంగా క్రిస్మస్ సంబురాలు చేసుకున్నారు. ఉదయాన్నే గ్రామల ప్రధాన విధుల గుండా భజన భక్తి పాటలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పరిశుద్ధ దేవాలయాల్లో ఏసు జననం గూర్చి సంగీత వాయిద్యములు పాడుతూ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా రేవ రెండ్ కాంతారావు గురువు మాట్లాడుతూ ప్రపంచమంతా ఘనంగా జరుపుకునే పండగ క్రిస్మస్ అని కొనియాడారు. పాపాన్ని జయించి మనసా, వాచా, కర్మణా, పరిశుద్ధ జీవితం కొనసాగించినప్పుడే పరలోక ప్రాప్తి లభిస్తుందని చెడును విడిచి మంచిని పంచిన ఘనత ఏసుక్రీస్తుకు మాత్రమే ఉందని జాలి కరుణ దయ వీటన్నిటిని పాటించినప్పుడే మానవ మనగడ ఉంటుందని వాక్యోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సంజీవరావు, లక్ష్మయ్య, భాస్కర్,ప్రభాకర్, సుభాష్, సాగర్, సామెల్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి కార్యక్రమం



**ప్రభాత సూర్య:** గురువారం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామం లో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ ఆధ్వర్యంలో లో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విప్లవాత్మక మార్పులకు వాజ్పేయి గారి పరిపాలన నిదర్శనమని ప్రతి గ్రామానికి గ్రామీణ సడక్ యోజన ద్వారా రోడ్ల అందించిన ఘనత వాజ్పేయి గారి ప్రభుత్వాన్నిదని, దేశరక్షణకు పోక్రాన్ అనుపరీక్షలు నిర్వహించి దేశానికి సత్తా చాటడం జరిగిందని చంద్రయాన్ 1 వంటి అంతరిక్ష ప్రయోగాలు రైతులకు ఎన్నో రకాల రుణ సదుపాయాలు పేదలకు అత్యుదయ పథకం కానీ విద్యార్థులకు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా విద్యారంగాన్ని ప్రతిష్ట మరియు దేశ రూపు రేఖలను మార్చిన ఘనత వాజ్పేయి గారిదని పార్టీ మూల సిద్ధాంతానికి కట్టుబడి పార్టీకి నిబద్ధత గల కార్యకర్తగా ఎన్నో సేవలు చేశారని ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ధూపాటి మట్టయ్య కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాం వెంకన్న, జవ్వాజి సత్యనారాయణ, బిజెపి జిల్లా నాయకులు బొల్లెద్దు లవయ్య గ్రామ వార్డు మెంబర్లు పెదమాం ప్రసాద్, మనపాటి జ్యోతి, గ్రామ బిజెపి నాయకులు కోల చంద్రయ్య పెదమాం వెంకటేశ్వర్లు, ఇరుగు దిండ్ల నరేష్, పేరం విలేకర్, ఈట మహేష్,దుండిగల నాగేందర్ రేణుక, కోడి రెక్క మౌనిక వెంకటేష్, జగినాల రమేష్, మహేష్, కార్తీక్, శంకర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ నా మీద అర్ధరహితమైన ఆరోపణలు చేయడం సరికాదు

## మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం

**గట్టుప్పల ప్రభాత సూర్య డిసెంబర్25:** నూతన సర్పంచ్ గా గెలుపొందిన నామని జగన్నాధం ప్రమాణస్వీకారం రోజున నా మీద వ్యక్తిగత రాజకీయ ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. గురువారం గట్టుప్పల మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. అధికారిక ప్రమాణస్వీకారం రోజున సర్పంచ్ గ్రామంలో ఐదు సంవత్సరాల కాలంలో ఎలా అభివృద్ధి చేస్తారో ప్రజలకు చెప్పకుండా తన మీద రాజకీయ ఆరోపణలు చేయడన్నీ తీవ్రంగా ఖండించారు,సర్పంచ్ ఎన్నికల్లో అధికంగా ఖర్చు అయ్యాయని డిప్రెషన్ లోనయ్యి విమర్శలు చేస్తున్నారని అన్నారు గతంలో సర్పంచ్ ఉన్న నామని జగన్నాధం ఫార్మ కంపెనీ కి డబ్బులు తీసుకుని అనుమతులు ఇచ్చిన చరిత్ర వారిదని మండిపడ్డారు,గతంలో పార్టీ కి కట్టుబడి ఉండి మా సొంత అన్నాని కాదని నిన్ను గెలిపించిన చరిత్ర తమదని గుర్తు చేసుకోవాలని హితవు పలికారు, ప్రజల క్షేమం పట్ల నీకు ఏ మాత్రం శుత్తశుద్ధి ఉన్న ఫార్మ కంపెనీ అనుమతులు రద్దు చేపించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పున్న కిషోర్ ,పున్న ఆనంద్, చిలుకురి ఆంజయ్య,తీరందాసు ఆనంద్,నారని జగన్,బొల్లెపల్లి వెంకటేశం,కర్నాటి శ్రీనివాస్,చేరుపల్లి క్రిష్ణ , దుబ్బాక మల్లేశం,గంజి కృష్ణయ్య పగిల్లా హనుమంతు,చేరుపల్లి నగేష్ ,నేలాంటి వెంకటేశం,కర్నాటి విరేశం,కుకూడాల స్వామి,కమ్మం రాజశేఖర్ నరేష్ కుకూడాల వినోదు,దోర్నాల బాలక్రిష్ణ, చిలువేరు అయోధ్య,ఏలే నాగేశ్వరరావు,పున్న స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సందర్శకులను ఆకట్టుకుంటున్న అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ.....





మాదాపూర్ ప్రభాత సూర్య : శిల్పారామం లో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా నిర్వహిస్తున్న చేనేత ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నవి.గురువారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీ అశోక్ గుర్జాలే శిష్య బృందం వయోలిన్ ప్రదర్శన ముప్పై మంది కళాకారులూ ఒకే సరి వయోలిన్ వాయించడం అత్యద్భుతంగా సాగింది. సందర్శకులందరు మంత్ర ముగ్ధులు అయ్యారు. యు ఎస్ నుండి విచ్చేసిన శ్రీమతి దీప్తి శశి గాత్ర కచేరి అలరించింది. కలైమామణి అవార్డీ డాక్టర్ శ్రీమతి సంగీత కబిలన్ బృందం భరతనాట్య ప్రదర్శన మరియు సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ వారు పంపించిన హర్యానా నుండి విచ్చేసిన శ్రీ నాగేంద్ర శర్మ గారి బృందం ఘుమార్ నృత్యాలు అలరించాయి.

# ఎన్నికల వాగ్దానం నిలబెట్టుకున్న ఉప సర్పంచ్ మహేష్ యాదవ్..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్25:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం రెడ్డి ఖానాపూర్ ఉప సర్పంచి మహేష్ యాదవ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గురువార గ్రామంలోని 7 వ వార్డులో బోరు బావి వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప సర్పంచి మహేష్ యాదవ్ మాట్లాడుతూ మొన్న జరిగిన సర్పంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తన సొంతదబ్బులతో 7 వార్డులో బోరు బావి వేయించామన్నారు.ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా నన్నారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా నన్నారు.అంతర్గత రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు, సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తా నన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ శ్రీను,భాస్కర్ రెడ్డి,రవికుమార్,మల్లేశం, నర్సింలు,ఆంజనేయులు, మంగలి నర్సింలు,చిన్న కుమార్, పాపయ్య,బాషా యాదవ్,ప్రశాంత్ పాల్గొన్నారు.



# ఘనంగా నస్తీపూర్ మహిళా సంఘం వార్షికోత్సవం

## నూతన పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించిన గ్రామ సంఘం సభ్యులు





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్25:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ గ్రామంలో మహిళా సంఘం వార్షికోత్సవ వేడుకలను గ్రామ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ నూతన పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఆడపిల్లలకు పిల్లల తల్లులకు సన్మాన కార్యక్రమం చేశారు. అయితే నస్తీపూర్ గ్రామ సంఘానికి ఒక ప్రత్యేకత ఉంది నస్తీపూర్ గ్రామంలో 9 గ్రూపులతో ఏర్పడిన గ్రామ సంఘం నేడు 20 మహిళా సంఘాల గ్రూపులతో గ్రామ సంఘం ముందుకు వెళుతుంది. వెలుగు గ్రామైక్య సంఘంలో సంఘంలోని సభ్యులకు ఎవరికైనా ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే ఈ సంఘం ద్వారా తక్కువ వడ్డీకి రుణము ఇచ్చేవారు. ఈ విధంగా సంఘం కార్యకలాపాలు నిర్వహించారు. మహిళలు ప్రసవించిన సమయంలో ఆడబిడ్డ పుడితే వారిని సన్మానించి వారికి ఆర్థిక తోడుపాటు అందించారు. ఈ సంఘం సభ్యులు బ్యాంకు నుండి తెచ్చుకున్న రుణాలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ మండలంలోనే నస్తీపూర్ గ్రామ సంఘం మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సంఘంలోని సభ్యులకు క్రమశిక్షణ, ఆర్థిక విలువలు, కుటుంబ విలువల కోసం అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించేవారు. గతంలో కూడా అలహా బాద్ బ్యాంకు నుండి అనేకమార్లు నస్తీపూర్ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో సంఘానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీల వివరాలను పలుమార్లు ఆడిట్ చేశారు. ఈ విషయం హత్నూర మండలంలోని అనేక గ్రామ సంఘాలకు ఆదర్శంగా తీసుకొని మండలంలోని సంఘాలను దృఢంగా తయారు చేశారు. అందుకే నస్తీపూర్ గ్రామైక్య సంఘానికి జిల్లాలోనే గుర్తింపు వచ్చింది. మహిళా గ్రామైక్య సంఘాల ద్వారా ప్రభుత్వం ఏదైతే కోరుకుంటుందో మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా మహిళలను తయారు చేశారు. ఈ విషయాన్ని నస్తీపూర్ గ్రామంలోని ఓ వ్యక్తి 25 సంవత్సరాల క్రితమే గ్రహించి మహిళా సంఘాలను దృఢంగా తయారు చేశారు. 1999 లో ఒక మొగ్గగా చిగురించిన మహిళా సంఘం నేడు పటిష్టంగా తయారయి గ్రామానికి ఆదర్శవంతంగా వెలుగు గ్రామైక్య సంఘం తయారైంది. ఈ సంఘం వార్షికోత్సవం రోజు నష్టిపూర్ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంటుంది. గ్రామంలోని ప్రజలందరికీ భోజనాలు ఏర్పాటు చేయడం, గ్రామంలోని వృద్ధులకు కూడా అనేక సందర్భాల్లో వీరు చేయూతనిచ్చిన పరిస్థితులు ఉన్నాయి. అందుకే ఈ గ్రామ సంఘం ద్వారా ఇంకా ముదు ముందు మంచి కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలోని ఆదర్శ గ్రామ సంఘముగా నిలవాలని పలువురు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ప్రమీల సాయిలు,ఉప సర్పంచి మహేందర్,వార్డు సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,గ్రామ సంఘం అధ్యక్షురాలు స్వప్న,కోశాధికారి అక్షయ, వి వో ఏ ప్రవీణ్, మాజీ గ్రూప్ లీడర్లు ఓ బి లు,గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# కుల సంఘాలు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సేవా కార్యక్రమాలు కొనసాగించాలి



**కూకట్ పల్లి, డిసెంబర్ 25 (ప్రభాత సూర్య) :** కుల సంఘాలు ఏవైనా ప్రజా ప్రయోజనాలను సేవా కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని కొనసాగాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు పిలుపుని చ్చారు. ఆయన గురువారం టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తో కలిసి తెలంగాణ కమ్మ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ జాతిలో పుట్టిన వారైనా ఆ జాతి మూలపురుషులను ఆదర్శంగా తీసుకుని ఆ జాతికి గౌరవ ప్రతిష్టలు పెంపొందించేలా ఎదగాలన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ కమ్మ సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్రంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. ఎవరికి ఏ సహాయం అవసరమైన సమాఖ్య ద్వారా అందజేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు బొడ్డు రవి, ఉపాధ్యక్షుడు కలగర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కోశాధికారి, రత్నాకర్, బిక్కసాని నాగేశ్వరరావు, అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి, కొడుకును హత్య చేసిన దుండగుడు

## మరో వ్యక్తి కి తీవ్ర రక్తపు గాయాలు

## తెల్లాపూర్ జ్యోతి రావు పూలే కాలనీలో ఘటన



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 25:** కత్తి పోట్లతో తల్లి, కుమారుడు అనుమానస్పదంగా హత్యకి గురయ్యారు. మరో వ్యక్తి రక్తపు మడుగులతో ఆస్పత్రిలో చేరిన సంఘటన గురువారం సంగారెడ్డి జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ప్రాథమికంగా తెలిసిన వివరాల ప్రకారం... నారాయణపేట జిల్లా కర్నీకి చెందిన శివ, వనపర్తి జిల్లా అమరచింతకు చెందిన మహిళ చంద్రకళ(30), ఆమె కుమారుడు రేవంత్(14)ను తీసుకొని తెల్లాపూర్ జ్యోతి రావు పూలే కాలనీలో నాలుగు రోజుల క్రితం వచ్చి నివాసం ఉంటున్నాడు. శివ క్యాబ్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఆయితే ఇంట్లో అలికిడి లేకపోవడంతో చుట్టుపక్కల వారు చూసేసరికి తల్లి చంద్రకళ, అమె కుమారుడు రేవంత్ లు హత్యకు గురయ్యారు. శివ అనే వ్యక్తి తీవ్రంగా రక్తపు మడుగులో గాయపడ్డాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో శివను స్థానికంగా ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కొల్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ హత్య వివాహేతర సంబంధం నేపథ్యంలో జరిగినట్లుగా పోలీసులు భావిస్తున్నారు.

# శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

## దేవస్థాన నూతన కమిటీ అధ్యక్షులుగా బడుగు జయప్రకాష్

## ఉపాధ్యక్షులుగా నోముల రఘునాథ్, గోశిక బాలాజీ

**చౌటుప్పల్.డిసెంబర్ 25. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థాన నూతన కమిటీకి ఈనెల 20న నిర్వహించిన ప్రత్యక్ష ఎన్నికల్లో భాగంగా దేవస్థాన కార్యవర్గముచే ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం ఎన్నికల అధికారి బడుగు శ్రీరాములు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ధర్మకర్తల మండలి, శాశ్వత సభ్యుల సమక్షంలో అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెల్లంకి గ్రామ సర్పంచ్ ఈడెం రాధా



శ్రీనివాస్ పాల్గొని నూతన దేవస్థానం కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసి వారిని ఘనంగా సన్మానించారు. దేవస్థానం కమిటీ పూర్వ అధ్యక్షులు గోశిక నరసింహా ను దేవస్థాన ధర్మకర్తగా ప్రకటించి ధర్మకర్తల మండలికి ఆహ్వానించారు. నూతన దేవస్థానం కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన నూతన కమిటీ అధ్యక్షులు బడుగు జయప్రకాష్, ఉపాధ్యక్షులు నోముల రఘునాథ్, గోశిక బాలాజీ లు, ప్రధాన కార్యదర్శి గోశిక బాల నరసింహ, సహాయ కార్యదర్శులు గోలి శ్రీనివాస్, గోశిక చంద్రకళ, కోశాధికారి బడుగు సుజాత, కార్యవర్గ సభ్యులు కర్నాటి జనార్ధన్, బడుగు క్రాంతి కుమార్, బాల్యం అనిల్ కుమార్, గుర్రం సంతోష్ కుమార్, దేవస్థాన ధర్మకర్తలు కందగట్ల బిక్షపతి, బడుగు మాణిక్యం, బడుగు లక్ష్మయ్య, చిక్క నరసింహ, గోషిక అంజయ్య, బడుగు శ్రీరాములు,గోశిక విఠలేశ్వర్, గుర్రం వెంకటేశం, గోశిక స్వామి, వనం ధనుంజయ, గుర్రం పాండురంగ, గోశిక నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కార్పొరేటర్ కొలుకుల జగన్ జన్మదిన వేడుకలు...

## హాజరైన ఎమ్మెల్యే కె.పి వివేకానంద గౌడ్, పలువురు ప్రజా ప్రతినిధులు , నాయకులు...





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం , జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ జన్మదిన వేడుకలు గురువారం డివిజన్ పరిధిలోని ఆయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎమ్మెల్యే కే వివేకానంద, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, రావుల శేషగిరి, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, మాజీ కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ, వైశ్య సంఘం నాయకులు తేరాల శ్రీనివాస్ గుప్తా, రేగూరి ప్రవీణ్ కుమార్ గుప్తా, ఉప్పల రమేష్ గుప్తా, సీనియర్ పాత్రికేయులు గడ్డమీది బాలరాజు, శ్రీనివాస్ , శేషారెడ్డి, నరేందర్ రాజు, శ్రీరామరాజు, వెంకటేష్, రాజు, శ్రీనివాస్ రెడ్డి, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, పలు బస్తీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, పలు కుల సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్పొరేటర్ కొలుకుల జగన్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ కొలుకుల జగన్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మనసారా కోరుకుంటున్నారు తెలిపారు. ప్రజల మధ్య ఉండే నాయకులకు ఎప్పటికీ మంచి భవిష్యత్తు ఉంటుందని, జగన్ ప్రజా నాయకుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు వైద్యం తో పాటు వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

## ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి.. బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కిషోర్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (ప్రభాత సూర్య) :** ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బికేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కిషోర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ గండి మైసమ్మ 294 సర్కిల్ సాయి పూజ కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 16వ ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ అధ్యక్షులు కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యంతో పాటు బస్తీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడమే నా లక్ష్యం అని, త్వరలో బస్తి బాట పేరుతో నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు బస్తీలు పర్యటించడం జరుగుతుందని అన్నారు. ఆరోగ్యంతో పాటు అభివృద్ధి కూడా ముఖ్యమని తెలియజేశారు. బికేఆర్ ఫౌండేషన్ కు సహకరిస్తున్న హాస్పటల్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కావలి గణేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఫాతిమా, భాస్కర్, కాసిం భాయ్, మూసిం భాయి, గజేంద్ర, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 101 వ జయంతి

## బిజెపి సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లని సన్మానించిన బిజెపి నాయకులు





**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 25( ప్రభాత సూర్య ):** భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 101 వ జయంతి సందర్భంగా సంస్థాన్ నారాయణపురం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జై హింద్ ఫంక్షన్ హాల్లో వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు తదనంతరం ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులుగా,ఉపసర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలుపొందిన భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి సన్మానం చేశారు మండల పరిధిలోని అల్లందేవిచెరువు,చిమిర్యాల గ్రామాలలో సర్పంచులుగా గెలుపొందిన సుర్వి సౌజన్య రాజుగౌడ్, ఉప్పల రమేష్ గౌడ్ లను శాలువాతో సత్కరించడం జరిగింది. అదేవిధంగా ఉపసర్పంచిలుగా గెలుపొందిన గుజ్జ గ్రామ ఉపసర్పంచ్ ఎలిజాల శీను, పుట్టపాక గ్రామ ఉపసర్పంచ్ బండమీది కిరణ్, సర్వేలు గ్రామ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ గౌడ్, వావిళ్ళపల్లి గ్రామ ఉపసర్పంచ్ మెరుగు సైదులు ముదిరాజ్ ను సత్కరించడం జరిగింది అదేవిధంగా మండల వ్యాప్తంగా ఎన్నికైనటువంటి 35 మంది వార్డు సభ్యులను దోనూరు వీరారెడ్డి శాలువాలతో సత్కరించడం జరిగింది . తదనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కువ సంఖ్యలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులుగా గెలవడం చాలా సంతోషంగా ఉందని ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మండల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మండల పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచనలోని దేవేందర్ యాదవ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ జిల్లా నాయకులు దాసోజు వెంకటాచారి భాస్కర నరసింహ గౌడ్ వంగరి రఘు జక్కర్తి బిక్షం నందగిరి జగత్ కుమార్ బూస శీను గడ్డం స్వామి కోడూరు బీరప్ప కొర్ర నరేందర్ నాయక్ కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్ కొర్ర శంకర్ చౌహాన్ సంగిశెట్టి లక్ష్మీనారాయణ ఉష్కాగుల గిరిబాబు గౌడ్ అంతటి శివశంకర్ గౌడ్ సుర్వి నరేష్ గౌడ్ గోధుమగడ్డ భవానిలింగారెడ్డి సుర్వి శేఖర్ గౌడ్, గుండు లింగస్వామి గౌడ్ వివిధ గ్రామాల నుండీ వార్డు మెంబర్లుగా గెలిచిన ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 25( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్, హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి కార్యక్రమాల గురించి ఇరువురూ చర్చించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ

## నిశాంత్‌రావు ఆర్థిక లావాదేవీలపై ఆరా

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. రాధాకిషన్‌రావు, తిరుపతన్న, శ్రవణ్‌రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. రెండ్రోజుల క్రితమే ప్రణీత్‌రావు, ప్రభాకర్‌రావును కలిపి విచారించిన అధికారులు.. ప్రభాకర్‌రావు కుమారుడు నిశాంత్‌రావు ఆర్థిక లావాదేవీలపై కూడా ప్రశ్నించారు. ప్రభాకర్‌రావు కస్టోడియల్ విచారణ ముగియనుండటంతో ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దక్కన్ కిచెన్ యజమాని నందకుమార్‌ను కూడా సిట్ విచారించింది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నందకుమార్ గతంలో అరెస్టయ్యారు. ఫోన్‌ట్యాపింగ్ కారణంగా ఎమ్మెల్యేల కొనుగోలు అంశం తెరపైకి వచ్చింది. దీంతో నందకుమార్ వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేసింది.

# నల్గొండ జిల్లా బీజేపీలో భగ్గుమన్న విభేదాలు

## సర్పంచ్‌లకు సన్మానం విషయంలో వివాదం

## పరస్పరం దాడులకు తెగించిన ఇరు వర్గాలు

నల్గొండ: నల్గొండ జిల్లాలో బీజేపీ లో విభేదాలు భగ్గుమన్నాయి. రెండు వర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జిల్లాలో పార్టీ తరఫున గెలిచిన 17 మంది సర్పంచ్‌లకు సన్మానం చేసే విషయంలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో బీజేపీ నేత పిల్లి రామరాజుపై ఓ వర్గం దాడి చేసింది. దాంతో జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డిపై మరో వర్గం దాడికి పాల్పడింది. ఈ ఘర్షణ గురించి తెలిసి బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అదేవిధంగా పోలీసులు కూడా అక్కడ భారీగా మోహరించారు. మరోవైపు ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులు, ఫొటోగ్రాఫర్ల కెమెరాలను కొందరు నేతలు లాక్కుని డేటాను డిలీట్ చేశారు. అందుకు నిరసనగా జర్నలిస్టులు బీజేపీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఈ క్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు క్షమాపణ చెప్పడంతో జర్నలిస్టులు ఆందోళన విరమించారు.

# దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి

అమరావతి: దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి దివంగత ప్రధాని వాజ్‌పేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే ఆద్యుడు వాజ్‌పేయి అని కొనియాడారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి.. ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్‌పేయి అని సీఎం వెల్లడించారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన వంటివి ఏర్పాటు చేసి సంపదను సృష్టించిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు.ఈరోజు ఒక చరిత్ర.. ఒక యుగ పురుషుడు పుట్టిన రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం నాడు అటల్ – మోడీ సుపరిపాలన యాత్ర ముగింపు సభలో సీఎం మాట్లాడుతూ.. శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నరోజును.. ప్రజా రాజధాని, దేవతల రాజధాని అమరావతిలో జరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేవతల రాజధాని ఏ విధంగా ఉందో ఊహించుకుంటున్నారన్నారు. అమరావతిని ప్రపంచం మొత్తం గుర్తు పెట్టుకునేలా చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని.. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 33వేల ఎకరాల భూమిని 29వేల మంది రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా ఇచ్చారని తెలిపారు. అటువంటి స్ఫూర్తిని ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కారాలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. అమరావతిలో ఒక చరిత్రను సృష్టించే విధంగా వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు.

# పుట్ట మధు అనుచరులే చెక్ డ్యామ్‌ని పేల్చివేసినట్టు అనుమానం

**కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లే ఉద్దేశంతోనే ఆరోపణలు**

**దుద్దిల్ల సోదరుల గురించి మాట్లాడితే చూస్తూ ఊరుకోము**

**అభివృద్ధి చూసి ఓర్వలేక మతిభ్రమించి మాట్లాడుతున్న పుట్ట మధు**

**మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు**



మంథని: కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లే ఉద్దేశంతోనే మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అనుచరులే సోమన్ పల్లి చెక్ డ్యామ్ ని పేల్చివేసినట్టు అనుమానంగా ఉందని మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు.గురువారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబు పై చేసినటువంటి వ్యాఖ్యల పై ఖండిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే, సర్పంచ్ లు ఆర్ల నాగరాజు,గట్టు దామోదర్,జాడి రామస్వామి,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం లు నాయకులు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేని పుట్ట మధు మతిభ్రమించి మాట్లాడుతున్నాడని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లాలనే అనే ఉద్దేశంతోనే దుద్దిల సోదరులపై ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. నిన్ను అరే ఓ పుట్ట మధు అనలేక కాదు నీతి, నిజాయితీ నేర్పించినటువంటి మా నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు కాబట్టి మేము నిన్ను ఏకవచంతో సంబోధించడం లేదన్నారు. గత ప్రభుత్వంలో కమిషన్లకు కక్కుర్తిపడి ఇసుక మాఫియా నడిపించిన చరిత్ర నీది కాదా అని ధ్వజం ఎత్తారు. ఇసుక మొత్తం తీసి పునాది కడితేనే చెక్ డ్యాములు దృఢంగా ఉంటాయనే విషయం తెలియదా నీకు అది ముందు తెలుసుకో అన్నారు. నాణ్యతలేని చెక్ డ్యాంలు కట్టి ప్రభుత్వానికి వేలాది కోట్ల నష్టానికి గురి చేసిన గత ప్రభుత్వ పాలకులు మీరు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారా ఇకనైనా మారండి అని అన్నారు.మంత్రి శ్రీధర్ బాబు ఏనాడు చెక్ డ్యాం లను వ్యతిరేకించ లేదన్నారు. అశాస్త్రీయంగా, నీ కమీషన్ ల కోసం, నాణ్యతా లోపంతో, నీ అనుచరులు, నీ బినామీదారులు కట్టిన చెక్ డ్యాం లను మాత్రమే వ్యతిరేకించిండన్నారు. నీ పేరు భయటికి వస్తుందన్న భయంతోని నువ్వు మొరుగుతున్నావనే విషయం అందరికి అర్థం అయ్యిందన్నారు. నీ అనుచరులతో నువ్వు నాణ్యత లేకుండా కట్టినావ్ కనుకనే ఆ చెక్ డ్యాం కూలిపోయిందన్నారు. చెక్ డ్యాం లను శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ లతో పోల్చినప్పుడే నీ మెదడు మోకాల్లలో ఉన్నదని అర్థమయ్యిందన్నారు. 70 ఏండ్లలో కాంగ్రెస్ కట్టించిన ఏ ఒక్క ప్రాజెక్టు కూలిపోలేదని, 10 ఏండ్ల మీపాలనలో మీరు కట్టిన ప్రాజెక్టులు, వంతెనలు చివరికి చెక్ డ్యాం లు కూడా కూలి పోతున్నాయని మంథని ప్రజలు అన్నీ చూస్తున్నారని అందుకే నీన్ను ఛీ కొడుతున్నారన్నారు. బలహీన వర్గాలను అంబేద్కర్ ను అడ్డంపెట్టుకుని బ్రతుకుతున్న నువ్వు బాబా సాహెబ్ ప్రశ్నించమన్నాడు గానీ నీలాగా భూతులు మాట్లాడమనలేదు,బాబా సాహెబ్ పోరాడమన్నాడు గాని నీలాగా బెదిరించ మనలేదు బాబా సాహెబ్ అణగారిన వర్గాల అభ్యున్నతిని కోరుకున్నాడు కానీ నీలాగా కోట్లకు పడగెత్తలేదని అన్నారు. 5 ఏండ్ల అధికారానికే వందల ఎకరాలు, కోట్ల విలువైన రాజమందిరాలు కట్టుకున్న నువ్వు శ్రీధర్ బాబు ను అవినీతి పరుడని ఆరోపిస్తే బుద్ధి, జ్ఞానం ఉన్నవారెవ్వరూ నమ్మరని అన్నారు. మంథని సమాజం ఇవ్వాల నిన్ను చూసి సిగ్గుపడుతున్నదని పూలవనంలో గంజాయి మొక్కలాగా మేధావుల గడ్డలో నీ లాంటి వాళ్ళు పుట్టడం మా దురదృష్టం అన్నారు. మంథని చెక్ డ్యాం ఎస్టిమేషన్ డబుల్ చేసి కోటి రూపాయలు మింగింది నువ్వు కాదా నీ జేబులు నింపుకోవడం కోసం తప్ప మంథని చెక్ డ్యాం ఏ రైతుకు అన్నంపెట్టిందో చెప్పు అని ప్రశ్నించారు. ఐదు సార్లు ప్రజలు గుండెల్లో పెట్టుకున్న శ్రీధర్ బాబును తెలివి తక్కువ దద్దమ్మ అంటున్నావు మంథని ప్రజలకు ఏది పంది ఏది నంది అనే విషయం బాగా తెలుసు అన్నారు. అదృష్టవశత్తు గెలిచిన పుట్ట మధు ఒక్కసారి గెలిపించినందుకే ఎన్నోనిండు ప్రాణాలను తిసినావు ఇంకా సిగ్గులేకుండా ఏ ముఖంతో ప్రజలను ప్రశ్నిస్తున్నవన్నారు.

# బంగ్లాలో ఆగని గొడవలు

ఢాకా, డిసెంబర్ 25: బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. ఉద్యమకారుల పేరుతో అల్లరి మూకలు అందరిపై దాడి చేసి, విధ్వంసం సృష్టించి తమ దారికి తెచ్చుకోవాలని అనుకుంటున్నాయి. అక్కడి మీడియా రంగం తీవ్రమైన ఒత్తిడికి గురవుతోంది. తాజాగా గ్లోబల్ టీవీ బంగ్లాదేశ్ న్యూస్ హెడ్ , ప్రముఖ యాంకర్ నజ్నీన్ మున్నీ లక్ష్యంగా తీవ్రస్థాయిలో బెదిరింపులు రావడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.డిసెంబర్ 21, 2025న సుమారు 7 నుంచి 8 మంది యువకులు ఢాకాలోని గ్లోబల్ టీవీ కార్యాలయంలోకి చొరబడ్డారు. వారు యాజమాన్యాన్ని కలిసి, 48 గంటల్లోగా నజ్నీన్ మున్నీని తన పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆమెను తొలగించకపోతే, ఇటీవల బంగ్లాదేశ్‌లోని ప్రముఖ పత్రికలైన ప్రోథోమ్ అలో, ది డైలీ స్టార్ కార్యాలయాలను తగలబెట్టినట్లుగానే, గ్లోబల్ టీవీ ఆఫీసును కూడా తగలబెడతామని హెచ్చరించారు.ఈ బెదిరింపులకు పాల్పడిన యువకులు తమను తాము వివక్ష వ్యతిరేక విద్యార్థి ఉద్యమం సభ్యులుగా



చెప్పుకున్నారు. నజ్నీన్ మున్నీ మాజీ ప్రధాని షేక్ హసీనా మద్దతుదారుగా ఉన్నారని ఆమె తన పదవిలో కొనసాగడానికి వీల్లేదని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల హత్యకు గురైన షరీఫ్ ఉస్మాన్ హాదీ మరణవార్తను ఛానెల్ సరిగ్గా కవర్ చేయలేదని, వార్తల్లో పక్షపాతం చూపిందని వారు మండిపడ్డారు.ఈ ఘటనపై నజ్నీన్ మున్నీ ఫేస్‌బుక్ వేదికగా స్పందించారు. తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేశారు. జర్నలిస్టుల స్వేచ్ఛను అణచివేయడానికి , వారిని భయపెట్టడానికి జరుగుతున్న కుట్రలో భాగంగానే ఈ బెదిరింపులు వస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఛానెల్ మేనేజింగ్ డైరెక్టర్ అహ్మద్ హొస్సేన్ కూడా ఆమెను తొలగించే డిమాండ్‌ను తిరస్కరించారు, ఆమె రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నారని వారు మద్దతుగా నిలిచారు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా ప్రస్తుతం ఆమెను విధులకు రావొద్దని యాజమాన్యం సూచించింది. షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయినప్పటి నుండి బంగ్లాదేశ్‌లో పత్రికా స్వేచ్ఛ ప్రశ్నార్థకంగా మారింది. అవామీ లీగ్ మద్దతుదారులుగా ముద్రవేసి జర్నలిస్టులపై దాడులు చేయడం, మీడియా కార్యాలయాలకు నిప్పు పెట్టడం నిత్యకృత్యంగా మారింది. కేవలం 15 రోజుల్లోనే మీడియాపై దాడులు తీవ్రమయ్యాయని, ఇది స్వతంత్ర జర్నలిజాన్ని గొంతు నొక్కడమేనని అంతర్జాతీయ పత్రికా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో జర్నలిస్టుల భద్రత గాలిలో దీపంగా మారింది. నజ్నీన్ మున్నీకి వచ్చిన బెదిరింపులు అక్కడి మీడియా ఎదుర్కొంటున్న తీవ్రమైన సంక్షోభానికి నిదర్శనంగా మారాయి.

# మీ సానుభూతి అవసరం లేదు

**శివాజీకి అనసూయ కౌంటర్**



**హైదరాబాద్, డిసెంబర్ 25:** టాలీవుడ్‌లో ఇటీవల చర్చనీయాంశంగా మారిన 'దండోరా' సినిమా ఈవెంట్ వివాదం మరింత ముదురుతోంది. హీరోయి న్ల దుస్తులపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్య లు ఇప్పటికే తీవ్ర విమర్శలకు దారి తీయగా, తాజాగా ఆయన తనను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలకు నటి అనసూయ భరద్వాజ్ గట్టిగా బదులిచ్చారు."త్వరలోనే మీ రుణం తీర్చుకునే అవకాశం నాకు కూడా రావాలని కోరుకుంటున్నా" అంటూ శివాజీ చేసిన వ్యాఖ్యల పట్ల అనసూయ తీవ్రంగా స్పందించారు. దీనిపై ఆమె సోషల్ మీడియా వేదికగా వీడియో విడుదల చేసి, తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. చాలా దాటుకుని వచ్చానని.. మీ సానుభూతి తనకు అవసరం లేదని చెప్పారు. తనను ఎలా కాపాడుకోవాలో తనకు తెలుసని అన్నారు.ప్రెస్ మీట్ లో తనను బాధితుడిగా చూపించుకునే ప్రయత్నాన్ని శివాజీ చేస్తున్నా రని... అది పూర్తిగా నార్సిస్టిక్ ప్రవర్తన అని వ్యాఖ్యానించారు. శివాజీ వ్యాఖ్యలను వ్యక్తిగ తంగా కాకుండా... మొత్తం మహిళ లపై చేసిన వ్యాఖ్యలుగా ఆమె అభివర్ణించారు.

**పురుషులే కారణం**

దండోరా' సినిమా ఈవెంట్‌లో హీరోయిన్ల దుస్తులపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం మహిళా కమిషన్ దాకా వెళ్లగా, శివాజీ ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణలు చెప్పినా వివాదం మాత్రం చల్లారడం లేదు.ఇప్పుడు ఈ అంశంపై సింగర్, సోషల్ యాక్టివిస్ట్ చిన్మయి మరోసారి ఘాటుగా స్పందించారు. శివాజీ వివరణలతో అసలు సమస్య పరిష్కారం కావడం లేదని... శివాజీ వివరణ ఇస్తున్న కొద్దీ, మహిళలకు ఇండస్ట్రీలో రక్షణ లేదనే విషయం మరింత స్పష్టమవుతోందని చెప్పారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

బద్వేలు: బద్వేల్ నియోజకవర్గంలో పలువురు లబ్ధిదారులకు నియోజకవర్గ ఇంచార్జ్ కె. రితీష్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా రూ. 19,64,872/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రితీష్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గంలోని పేదలకు మెరుగైన వైద్యం అందుతోందని, ఈ నిధి ఎంతోమందికి భరోసానిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ టౌన్ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్రెడ్డి ఎక్స్ స్టేట్ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ ఈగ సుబ్బారెడ్డి శివయ్య స్వామి టీడీపి పట్టణ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట:** సిద్దిపేట పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గోన్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు అందరికీ క్రిస్మస్ పర్వదిన శు భాకాంక్షలు. ప్రతి ఏడాది ఆనవాయితీగా క్రిస్మస్ వేడుకల్లో ఇక్కడ పాల్గొంటునాను. ఈ పవిత్ర మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది క్రిస్టియన్ లు ఈ పండగ జరుపుకుంటున్నారు. ఏసు ప్రభువు ఎంతో మంచి సందేశాన్ని ప్రపంచానికి అందించారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను, క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు..యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా ఉండాలికెసిఆర్ గత ప్రభుత్వంలో క్రిస్మస్ సందర్భంగా రెండు రోజుల పాటు సెలవులు ఇచ్చారు. కెసిఆర్ అన్ని మతాలను గౌరవించారు. క్రిస్మస్ కిట్టు, బతుకమ్మ చీరెలు, రంజన్ తోపా ను కెసిఆర్ అందించారు.

# శేరిలింగంపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

రంగారెడ్డి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో క్రీస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి..ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలతో చర్చిలు కిటకిటలాడుతున్నాయి..అర్థరాత్రి నుంచే ప్రార్థనలు ప్రారంభించారు..ఏసుజన్మవృత్తాంతాన్ని తెలిపేలా ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు భక్తులకు ఆశీస్సులు అందజేస్తున్నారు.మియాపూర్ కల్వరి టెంపుల్ లో క్రీస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఉదయం 6 గంటల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కల్వరి టెంపుల్ లోని సువార్త సందేశాలను తిలకించారు..ఆసియా ఖండంలోనే అతిపెద్ద క్రిస్టియన్ టెంపుల్ లో ఒకటైన కల్వరి టెంపుల్ లో బ్రదర్ సతిష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు..ఏసుక్రీస్తు జననం పై కళాకారులు చేసిన నాటకం అందరిని ఆకట్టుకుంది.ప్రతి ఏటా క్రిస్మస్ వేడుకలను తిలకించేందుకు లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు..

## రోబోటిక్స్‌లో రాణిస్తున్న పెద్దపల్లి జిల్లా యువత

విద్యార్థులకు ఉన్నత శిక్షణ అందిస్తున్న కోడింగ్ యంత్ర రోబోటిక్స్ సంస్థ

మంథని: జాతీయ స్థాయి రోబోటిక్ పోటీలకు ఎంపికైన ఆరు టీమ్‌లు పెద్దపల్లి జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలుస్తున్నారు.కోడింగ్ యంత్ర వ్యవస్థాపకుడు, సంస్థ డైరెక్టర్ ఒల్లాల ప్రవీణ్ గౌడ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుర్రం శశి వర్ధన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోడింగ్ యంత్ర రోబోటిక్స్ సంస్థ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ స్థాయి రోబోటిక్ పోటీలకు ఎంపికయ్యారు. పోయిన వారంలో ఓక్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించబడిన రోబోఫెస్ట్ 2025%-%26 పోటీలలో, కోడింగ్ యంత్ర ద్వారా శిక్షణ పొందిన మొత్తం ఆరు టీమ్‌లు జాతీయ స్థాయికి అర్హత సాధించాయి. ఈ పోటీలలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు కూడా కోడింగ్ యంత్ర సంస్థలో శిక్షణ పొంది, ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కోడింగ్ యంత్ర వ్యవస్థాపకుడు, సంస్థ డైరెక్టర్ ఒల్లాల ప్రవీణ్ గౌడ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుర్రం శశి వర్ధన్ లకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ఉత్తమ సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించాలని తెలిపారు. భవిష్యత్తులో అంతర్జాతీయ వేదికలపై పెద్దపల్లి విద్యార్థులు మెరవాలనే లక్ష్యంతో అన్ని విద్యాసంస్థలు ముందుకొచ్చి విద్యార్థులకు రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీ, కోడింగ్, త్రీడి ప్రింటింగ్ వంటి ఆధునిక నైపుణ్యాలు అందించాలని వారు పిలుపునిచ్చారు.

## కళాశాల వద్ద నుంచి వైన్ షావును తరలించాలి.

జయశంకర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో వైన్స్‌లపై ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా అఖిలపక్ష ఆందోళన చేశారువిద్యార్థులను మద్యపానానికి బానిసలు చేస్తే ఊరుకునేది లేదని నాయకుల హెచ్చరించారు. చిట్యాల మండల కేంద్రంలో ఉన్న లక్ష్మీనరసింహ వైన్స్ కారణంగా జూనియర్ కాలేజీ విద్యార్థులు మద్యపానానికి బానిసలవుతున్నారని ఆరోపిస్తూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్, వీ సీ కే యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్, రాష్ట్ర నాయకులు %-% వరంగల్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి ఎస్ఎఫ్‌కే సాగర్, టీ ఆర్ పీ యూత్ జిల్లా అధ్యక్షులు బండి సునిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ %- %రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యావ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నమైందని, నిబంధనల ప్రకారం విద్యాసంస్థలకు కనీసం ఒక కిలోమీటర్ దూరంలో ఉండాల్సిన వైన్ షాపులు మండల కేంద్రాల్లో, కాలేజీలకు అతి సమీపంలో కొనసాగడం వల్ల విద్యార్థులు మద్యపానానికి అలవాటుపడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల విద్యార్థినీలు, మహిళలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైన్ షాప్ అనుమతుల విషయంలో ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి, చిట్యాల మండల కేంద్రంలో ఉన్న వైన్ షాపులను ఊరికి దూరంగా తరలించడంతో పాటు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్షాల తరపున డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం పోలీసులు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీధర్, విష్ణు, మహేష్ కుమార్, కిట్టు, సిద్ధు, చింటూ, మహేష్తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో యశోదాబెన్

**హైదరాబాద్, డిసెంబర్ 25:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాజీ భార్య యశోదా బెన్ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. ఆమె తన సోదరుడు, మరో 18 మంది బంధువులతో కలిసి నగరంలోని పలు చారిత్రక ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం చార్మినార్‌లోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం, లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారి ఆలయాలను కూడా ఆమె దర్శించనున్నారు. గతంలో కూడా యశోదా బెన్ తెలంగాణలోని పలు ఆలయాలను దర్శించి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మాజీ భార్య యశోదా బెన్ ప్రస్తుతం హైదరాబాద్ లో పర్యటిస్తున్నారు. నగరంలోని పలు చారిత్రక ఆలయాలను సందర్శించి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈక్రమంలో బుధవారం యశోదా బెన్ చాంద్రాయణగుట్ట ప్రాంతంలో ఉన్న పలు చారిత్రక ఆలయాలను దర్శించుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె ఒక్కరే హైదరాబాద్ పర్యటనకు రాలేదు. యశోదాబెన్ సోదరుడు అశోక్‌తో పాటు మరో 18 మంది బంధువులతో కలిసి ఆమె ఈ ఆధ్యాత్మిక పర్యటనకు వచ్చారు.యశోదా బెన్ హైదరాబాద్ పర్యటనలో భాగంగా బుధవారం ఆమెతో పాటు మిగతా వారు చాంద్రాయణగుట్టలో ఉన్న పలు ఆలయను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో నేడు గురువారం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంతో పాటు.. లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవార్ల ఆలయాలను కూడా సందర్శించనున్నారు. యశోదా బెన్ బంధువులు కొందరు చాంద్రాయణగుట్ట ఆర్ఎస్ఎస్ మైదానం సమీపంలో నివసిస్తున్నారు. ఆమె వారి ఇంటికి అతిథిగా వచ్చారు.ఈ ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా యశోదా బెన్.. బుధవారం పాతబస్తీలోని పలు ప్రసిద్ధ, చారిత్రక ఆలయాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. దీనిలో భాగంగా ముందుగా ఆమె శ్రీదేవి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత ఆహె చాంద్రాయణగుట్టపై కొలువైన శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయానికి వెళ్లారు. ఆ తర్వాత శివాలయాన్ని సందర్శించారు.

# ద్వితీయ శ్రేణి నగరాల్లో పెరిగిన ఇళ్ల అమ్మకాలు

న్యూఢిల్లీ: దేశంలోని 15 ప్రధాన ద్వితీయ శ్రేణి నగరాల్లో ఇళ్ల అమ్మకాలు వార్షిక ప్రాతిపదికన జూలై%-%సెప్టెంబర్ త్రైమాసికంలో 4% పెరిగి రూ.37,409 కోట్లకు చేరినట్లు స్థిరాస్తి డేటా అనలిటిక్ సంస్థ ప్రాప్‌ఈక్విటీ నివేదిక తెలిపింది. వార్షిక ప్రాతిపదికన గృహ విక్రయాల సంఖ్య (వాల్యూమ్స్ పరంగా) 4% తగ్గి 39,201 యూనిట్లకు పరిమితమైనట్లు నివేదిక పేర్కొంది. ఇక కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన హౌసింగ్ యూనిట్ల సంఖ్య(కొత్త సప్లై) 10% క్షీణించి 28,721కు దిగివచ్చింది. అహ్మదాబాద్, సూరత్, గాంధీ నగర్, వడోదర, జైపూర్, నాసిక్, నాగ్‌పూర్, మొహాలి, భువనేశ్వర్, లక్నో, భూపాల్, కొయంబత్తూర్, గోవా త్రివేంద్రం, కొచ్చి.... ఈ 15 నగరాల్లో అతిపెద్ద రియల్ ఎస్టేట్ మార్కెట్ అహ్మదాబాద్‌లో వార్షిక ప్రాతిపదికన ఇళ్ల అమ్మకాలు 6% తగ్గి 13,021 యూనిట్లకు పరిమితమయ్యాయి. సూరత్‌లో విక్రయాలు 8% క్షీణించి 4,936 యూనిట్లకు దిగివచ్చాయి. కొత్త ప్రాజెక్టుల ఆవిష్కరణ, అమ్మకాల్లో 60% గుజరాత్‌లోని ప్రధాన నగరాలైన అహ్మదాబాద్, సూరత్, గాంధీ నగర్, వడోదరల్లో నమోదయ్యాయి. భారత ఆర్థిక వృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ప్రధాన శక్తి కేంద్రాలుగా టైర్%-%2 నగరాలు ఎదుగుతున్నాయని ప్రాప్‌ఈక్విటీ ఫౌండర్, సీఈఓ సమీర్ జసుజా తెలిపారు. ఉద్యోగ అవకాశాల విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రాంతాల మధ్య మెరుగుతున్న అనుసంధానం(కనెక్టివిటీ) అంశాలు రియల్



ఎస్టేట్ విభాగాల్లో డిమాండ్‌ను పెంచుతున్నా యని పేర్కొన్నారు. సెప్టెంబర్ త్రైమాసికంలో కొత్త గృహ ప్రాజెక్టుల లాంచింగ్ క్షీణించడమనేది మందగమనానికి సంకేతంగా కాకుండా, రియల్ ఎస్టేట్ డెవలపర్లు తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయమని స్టోన్‌క్రాఫ్ట్ గ్రూప్ వ్యవస్థాపకుడు కీర్తి చిలుకూరి తెలిపారు.



## జీఎస్టీ వసూళ్లు డౌన్.. నవంబర్ నెలలో రూ 1.7 లక్షల కోట్లు

న్యూఢిల్లీ: గత కొన్ని నెలలుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన జీఎస్టీ వసూళ్లకు బ్రేక్‌పడింది. గత నెలకుగాను రూ.1.70 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. జీఎస్టీ రేట్లను తగ్గించడంతో వసూళ్లలో గండిపడిందని పేర్కొంది. క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1.69 లక్షల కోట్లతో పోలిస్తే స్వల్పంగా పెరుగుదల నమోదు చేసుకున్నది. అయినప్పటికీ గడిచిన ఏడాదికాలంలో ఇదే తక్కువస్థాయి వసూళ్లు కావడం విశేషం. నవంబర్ నెలలో వసూలైన రూ.1.70 లక్షల కోట్లతో దేశీయంగా రూ.1.24 లక్షల కోట్లు వసూలవగా, దిగుమతి చేసుకున్న వస్తువులపై విధించే పన్నుతో రూ.45,976 కోట్ల నిధులు సమకూరాయి. రిఫండ్స్ 4 శాతం తగ్గి రూ.18,196 కోట్లకు పరిమితమయ్యాయి. జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా రేట్లను కుదించడంతోపాటు పలు లగ్జరీ ఉత్పత్తులపై పన్నును కోత పెట్టడంతో వసూళ్లు భారీగా పడిపోయాయని తెలిపింది. గతంలో నాలుగు రకాల పన్ను విధించిన కేంద్రం.. ప్రస్తుతం దీనిని 5 శాతం, 18 శాతానికి తగ్గించింది. అక్టోబర్‌లో నమోదైన రూ.1.96 లక్షల కోట్లతో పోలిస్తే భారీగా తగ్గింది.

## రూపీ ఇంట్రా-డే కష్టాలు.. తొలిసారి 89.79 స్థాయికి..



ముంబై, డిసెంబర్ 1: డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మళ్లీ పడిపోయింది. సోమవారం ఫారెక్స్ మార్కెట్ ట్రేడింగ్‌లో 8 పైసలు క్షీణించి 89.53కు పతనమైంది. అయితే ఒకానొక దశలో మునుపెన్నడూ లేని స్థాయికి నష్టపోవడం గమనార్హం. తొలిసారి 89.79కి దిగజారింది. రూపీకి ఇంట్రా-డేలో ఇదే అత్యంత కనిష్ఠం. దీంతో గత నెల 21న నమోదైన 89.66 స్థాయి కనుమరుగైపోయినైట్టెంది. నిజానికి ఆ రోజున రూపాయి అక్కడే ముగిసింది. దీంతో ఇప్పటికీ క్లోజింగ్‌లో అదే ఆల్‌టైమ్ కనిష్ఠం. ఇదిలావుంటే మార్కెట్‌లో డాలర్‌కు పెద్ద ఎత్తున డిమాండ్ రావడం.. రూపాయిని బలహీనపర్చింది. అయితే అమెరికా-భారత్ మధ్య వాణిజ్య లోటు పెరుగుతుండటం, ఇరు దేశాల నడుమ వాణిజ్య ఒప్పందం ఆలస్యమవుతుండటం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) జోక్యం పరిమితంగానే ఉంటుండటం వంటివి రూపాయి నష్టాలను పెంచుతున్నాయని ఫారెక్స్ ట్రేడర్లు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. కాగా, ఉదయం ఆరంభంలో 89.45 వద్ద రూపాయి మొదలైంది.

## జనవరి నుంచి ఈ కారు ధరల పెంపు!

2026 ప్రారంభంలో సీలియన్ 7 ధరలు పెరుగుతాయని బీవైడీ ఇండియా ప్రకటించింది. 2025 ఫిబ్రవరిలో ఇండియన్ మార్కెట్లో లాంచ్ అయిన ఈ ఎలక్ట్రిక్ కారు.. బీఎండబ్ల్యూ ఐఎక్స్ ఎల్డబ్ల్యూబీ, టెస్లా మోడల్ వై, కియా ఈవీ6, హ్యుందాయ్ ఐయోనిక్ 5, వోల్వో ఈసీ40 వంటివాటికి ప్రత్యర్థిగా ఉంది. బీవైడీ సీలియన్ 7 ధరలు రూ. 48.9 లక్షల నుంచి రూ. 54.9 లక్షల (ధరలు ఎక్స్-షోరూమ్, ఇండియా) వరకు ఉన్నాయి. డిసెంబర్ 31, 2025న లేదా అంతకు ముందు ఈ ఎలక్ట్రిక్ కారును బుక్ చేసుకున్న వారికి ఈ ధరలే వర్తిస్తాయి. 2026 జనవరి 1 నుంచి ధరల్లో మార్పులు జరగనున్నాయి. కాబట్టి అప్పుడు బుక్ చేసుకున్న వారికి కొత్త ధరలు వర్తిస్తాయి. అయితే కంపెనీ ధరలను ఎంత పెంచుతుందనే విషయాన్ని వెల్లడించలేదు.భారతదేశంలో ఇప్పటివరకు 2,000 యూనిట్లకు పైగా సీలియన్ 7 ఎలక్ట్రిక్ కార్లు అమ్ముడయ్యాయి. ఇది 82.56%నెఔష్ట్ర% బ్యాటరీ ఎంపికలో అందుబాటులో ఉంది. ప్రీమియం వేరియంట్‌లో 313%ష్ట్రజూ ఑ 380చీఎ%లను అభివృద్ధి చేసే రియర్ మౌంటెడ్ మోటారుకు శక్తినిస్తుంది.



## వాహన విక్రయాలు అదుర్స్.. కలిసొచ్చిన జీఎస్టీ తగ్గింపు..

న్యూఢిల్లీ: వాహన అమ్మకాలు టాప్‌గేర్‌లో దూసుకుపోయాయి. పండుగ సీజన్ ముగిసినప్పటికీ వాహనాలకు డిమాండ్ మాత్రం తగ్గలేదు. దీంతో గత నెలలో కార్ల తయారీలో అగ్రగామి సంస్థలైన మారుతి సుజుకీ, టాటా మోటర్స్, మహీంద్రాలు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్నాయి. మారుతి సుజుకీ అయితే నవంబర్ నెలలో రికార్డు స్థాయి విక్రయాలు జరిపింది. కంపెనీ 40 ఏండ్ల చరిత్రలో ఒక నెలలో ఇంతటి స్థాయిలో అమ్మకాలు జరపడం ఇదే తొలిసారి కావడం విశేషం. గత నెలలో ఎగుమతులు కలుపుకొని 2.29 లక్షల యూనిట్ల వాహనాలను అమ్మేసింది. వీటిలో దేశీయంగా 1.70 లక్షలు విక్రయించింది. వీటిలో చిన్న కార్లు, ఎస్‌యూవీలు అత్యధికంగా అమ్ముడయ్యాయని మారుతి సీనియర్ ఎగ్జిక్యూటివ్ పార్థో బెనర్జీ తెలిపారు. మరోవైపు, టాటా మోటర్స్ ప్యాసింజర్ 57,436 యూనిట్ల వాహనాలను విక్రయించగా, మహీంద్రా అండ్ మహీంద్రా 56,336 యూనిట్లు, హ్యుందాయ్ మోటర్ 50 వేల యూనిట్లు, టయోటా కిర్లోస్కర్ 33,752, కియా ఇండియా 24 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. ద్విచక్ర వాహన విషయానికి వస్తే హెూండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ 5,91,136 బైకులను విక్రయించింది.

## ఏఐ స్మార్ట్ గ్లాసెస్: ఉపయోగాలెన్నో..

ఓక్లీ మెటా గ్లాసెస్ గురించి చాలామంది వినే ఉంటారు. జూన్‌లో ప్రపంచ మార్కెట్లలో లాంచ్ అయిన ఈ గ్లాసెస్ ఇప్పుడు భారతదేశంలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉన్నాయి. ఈ స్మార్ట్ గ్లాసెస్ గురించి పూర్తి వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ -ఆధారిత స్మార్ట్ గ్లాసెస్‌ను.. స్పోర్ట్స్ పెర్ఫార్మెన్స్ పరికరాల తయారీదారు ఓక్లీ సహకారంతో అభివృద్ధి చేశారు. ఇది కేవలం గ్లాసెస్ మాత్రమే కాదు.. ఫోటోలు తీసుకోవచ్చు, వీడియోలు రికార్డ్ చేయవచ్చు. అంతే కాకుండా వాయిస్ అసిస్టెంట్ ద్వారా.. చాలా పనులను సులభంగా చేసుకోవచ్చు కూడా.భారతదేశంలో ఓక్లీ మెటా గ్లాసెస్.. క్లియర్ ప్రిజం అనే రెండు వేరియంట్‌లలో అందుబాటులో ఉంది. వీటి ప్రారంభ ధరలు రూ. 41,800. అయితే ఎందుకుని లెన్స్ ఆధారంగా ధరలు మారుతాయి. కాబట్టి ప్రిజం పోలరైజ్డ్ వేరియంట్ ధర రూ. 44,200 కాగా, ప్రిజం ట్రాన్సిషన్ లెన్స్‌లతో కూడిన ఓక్లీ మెటా HSTN ధర రూ. 47,600. క్లీ మెటా స్మార్ట్ గ్లాసెస్ ఈరోజు (డిసెంబర్ 1) నుంచి సన్‌గ్లాస్ హట్.. దేశంలోని ప్రముఖ ఆప్టికల్ & ఐవేర్ రిటైలర్ల ద్వారా కొనుగోలుకు అందుబాటులో ఉన్నాయి. ఓక్లీ మెటా గ్లాసెస్ 12 మెగాపిక్సెల్ కెమెరాతో వస్తుంది. ఇది 100-డిగ్రీల ఫీల్డ్-ఆఫ్-వ్యూతో సెకనుకు 30 ఫ్రేమ్‌ల వద్ద 3K వీడియో రిజల్యూషన్‌లో పాయింట్-ఆఫ్-వ్యూ వీడియో రికార్డింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. స్టాండర్డ్, స్లో మోషన్ హైపర్‌లాప్స్ వీడియో రికార్డింగ్ మోడ్‌లకు మద్దతు ఇస్తుంది. వినియోగదారులు 3024 x 4032 పిక్సెల్స్ రిజల్యూషన్‌లో కూడా ఫోటోలను తీయడానికి అనుమతిస్తుంది. ఈ స్మార్ట్ గ్లాసెస్ 32%+దీ% ఆన్‌బోర్డ్ స్టోరేజితో వస్తుందని సంస్థ వెల్లడించింది. మొత్తం మీద ఇచ్చి చాలా విధాలుగా పనికొస్తుందని స్పష్టంగా అర్థమవుతోంది.



# మొబైల్స్‌లో 'సంచార్ సాథీ' తప్పనిసరి

కొత్త హ్యాండ్‌సెట్స్‌లో ప్రీ%-%ఇన్‌స్టాల్ చేయాల్సిందే
తయారీ సంస్థలకు డాట్ ఆదేశం 90 రోజుల గడువు

న్యూఢిల్లీ: మోసపూరిత కాల్స్ మొదలైన వాటిపై ఫిర్యాదు చేసేందుకు ఉపయోగపడే సంచార్ సాథీ యాప్‌ను కొత్త హ్యాండ్‌సెట్స్‌లో ముందుగానే ఇన్‌స్టాల్ చేయాలంటూ మొబైల్ ఫోన్ల తయారీ సంస్థలు, దిగుమతిదారులను టెలికం శాఖ (డాట్) ఆదేశించింది. ఇందుకు 90 రోజుల గడువు విధించింది. ఆ తర్వాత నుంచి తయారయ్యే ఫోన్లలో తప్పనిసరిగా సంచార్ సాథీ ప్రీ%-%ఇన్‌స్టాల్ చేయాల్సిందేనని నవంబర్ 28న జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొంది. దీని ప్రకారం మొబైల్ ఫోన్‌లో సంచార్ సాథీ యాప్ చూడగానే కనిపించేలా, ఉపయోగించుకునే విధంగా ఉండాలి. దాన్ని డిజేబుల్ చేయకూడదు. పరిమితుల్లాంటివేవీ ఉండకూడదు.

**ఇప్పుడున్న ఫోన్లనూ అప్‌డేట్ చేయాలి ..**

ఇప్పటికే భారత్‌లో తయారైనవి, విక్రేతల దగ్గర ఉన్నవాటికి సంబంధించి తయారీ సంస్థలు, దిగుమతిదారులు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా యాప్‌ను అందించాల్సి ఉంటుందని డాట్ పేర్కొంది. ఈ ఆదేశాల అమలు తీరుతెన్నుల గురించి, ఉత్తర్వులు వెలువడిన 120 రోజుల్లో అన్ని సంస్థలు, దిగుమతిదారులు కాంప్లయెన్స్ రిపోర్టును సమర్పించాల్సి ఉంటుందని




తెలిపింది. ప్రస్తుతం యాపిల్, శాంసంగ్, గూగుల్, వివో, ఒప్పో, షావోమీలాంటి దిగ్గజాలు భారత్‌లో హ్యాండ్‌సెట్స్‌ని తయారు చేస్తున్నాయి. ఐఎంఈఐ (ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ నంబర్) దుర్వినియోగంపై సందేహాలుంటే ఫిర్యాదు చేసేందుకు, మొబైల్ డివైజ్‌లలోని ఐఎంఈఐలు సిసలైనవేనని నిర్ధారించుకునేందుకు సంచార్ సాథీ ఉపయోగపడుతుంది. 15 అంకెల ఐఎంఈఐ నంబరు సహా మొబైల్ ఫోన్‌ని గుర్తించేందుకు ఉపయోగపడే దేన్నైనా మార్చివేయడాన్ని నాన్-బెయిలబుల్ నేరంగా పరిగణిస్తారు. ఇందుకు రూ. 50 లక్షల వరకు జరిమానా, మూడేళ్ల వరకు జైలుశిక్షలాంటివి ఉంటాయి.

# అనసూయ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్!?



ఒక్కసారిగా అనసూయ మళ్ళీ హాట్ టాపిక్ అయింది. అందుకు ప్రధాన కారణం ఓ వీడియో సాంగ్. ప్రభుదేవా, రాయ్ లక్ష్మీ, అనసూయ భరద్వాజ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వోల్ఫ్' మళ్లీ వార్తల్లో నిలిచింది. 2023 ఆగస్టులో టీజర్‌ను విడుదల చేసిన ఈ చిత్ర బృందం, ఇన్నాళ్ల విరామం తర్వాత తాజాగా ఓ కొత్త అప్డేట్ ఇచ్చింది. తాజాగా విడుదలైన "సాసా సాసా" అనే తమిళ లిరికల్ వీడియో సాంగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ పాటలో ప్రభుదేవా తన సొగసైన డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకుంటూ కనిపిస్తారు. ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న హీరో జీవితంలో ముగ్గురు అందమైన యువతులు ఒక్కొక్కరిగా ప్రవేశించడం, వారంతా చాటుగా మొబైల్‌లో వీడియోలు తీయడం, హీరోను ఆటపట్టించడం వంటి రొమాంటిక్ సన్నివేశాల మధ్య ఈ పాట సాగుతుంది. మెలోడీకి తోడు స్టైలిష్ విజువల్స్, ప్రభుదేవా ఎనర్జిటిక్ డ్యాన్స్ ఫ్యాన్స్‌కి స్పెషల్ ట్రీట్‌గా మారాయి. ఇప్పటికే ఈ త్రీసమ్ రొమాంటిక్ సాంగ్ యువతలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రెజెంటేషన్‌లో ఉన్న క్లాస్ టచ్, సంగీతంలో ఉన్న మోడర్న్ బీట్‌లు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. అయితే అనసూయ భరద్వాజ్ ఇలాంటి సాంగ్‌లో నటించడం కొంతమందిని ఆశ్చర్యపరిచింది. ఆమె ఓ తాంత్రికురాలి పాత్రలో కనిపించబోతున్నారని, ఆ రోల్ హర్రర్%-%రోమాన్స్ మిక్స్‌గా ఉంటుందని సమాచారం. అయినా, నెటిజన్లు "ఇలాంటి పాత్రలో అనసూయ ఎందుకు నటించింది?" అంటూ సోషల్ మీడియాలో విభిన్న కామెంట్లు చేస్తున్నారు. కొంతమంది ఆమెపై వ్యంగ్యంగా ట్వీట్లు చేస్తుండగా, మరికొందరు మాత్రం ఆమె కొత్త ప్రయోగాన్ని మెచ్చుకుంటున్నారు. ఏదేమైనా, "సాసా సాసా" పాటతో ఈ సినిమా మీద మళ్లీ చర్చ మొదలైంది.వినూ వెంకటేష్ దర్శకత్వంలో రూపొందిన 'వోల్ఫ్' చిత్రం ప్రభుదేవా కెరీర్‌లో 60వ సినిమాగా నిలవబోతోంది. సందేశ్ నాగరాజు, సందేశ్ ఎన్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం త్వరలోనే తమిళంతో పాటు తెలుగు మరియు ఇతర భాషల్లో విడుదల కానుంది.

# ఏకే 64లో లారెన్స్, విజయ్ సేతుపతి?



తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ నటిస్తున్న తాజా యాక్షన్ చిత్రం 'ఏకే 64' గురించి మరో కీలక అప్డేట్ బయటకు వచ్చింది. ఆదిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో రూపొందుతున్నఈ పాన్ ఇండియా భారీ ప్రాజెక్ట్ కోసం గణనీయమైన బడ్జెట్‌ను కేటాయించినట్టు తెలిసింది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో అజిత్‌తో పాటు మరో ఇద్దరు స్టార్ హీరోలు కూడా కీలక పాత్రల్లో నటించబోతున్నారు.వారు విజయ్ సేతుపతి,రాఘవ లారెన్స్. అయితే వీరిద్దరూ ప్రతినాయకులుగా నటిస్తున్నారా? లేక అజిత్‌కు అండగా నిలిచే శక్తివంతమైన పాత్రల్లో వస్తారా?అన్నది చిత్రయూనిట్ ఇంకా వెల్లడించలేదు. కానీ ఇండస్ట్రీ వర్గాల మాటల ప్రకారం, వీరి రోల్స్ మల్టీ-డైమెన్షనల్‌గా ఉండనున్నాయని,కేవలం ప్రతినాయక పాత్రలుగా మాత్రమే కాకుండా కథలో ప్రధాన మలుపులకు కారణమవుతారని సమాచారం. ఇటీవల 'వాలిమై', 'వీర్‌మా', 'తునివు', 'గుడ్ బ్యాడ్ అగ్లీ' వంటి సినిమాలతో వరుస హిట్లు అందుకున్న అజిత్ ఈసారి మరింత స్టైలిష్, మాస్, అలాగే ఎమోషన్ కలగలిపిన పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను ఎంచుకున్నారని తెలుస్తోంది. జనవరిలో ఈ సినిమా సంబంధించిన పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటిస్తామని అజిత్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ సినిమాకి దేశంలోనే అగ్రశ్రేణి టెక్నీషియన్లు, యాక్షన్ మాస్టర్లు, డీఓపీ లు కలిసి పనిచేస్తున్నట్టు సమాచారం. అలాగే ఈ ప్రాజెక్ట్ కోసం అజిత్ తన కెరీర్‌లోనే అత్యధిక పారితోషికం తీసుకుంటున్నారని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇక రాఘవ లారెన్స్ ప్రస్తుతం 'కాంచన 4' షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. పూజా హెగ్డే, నోరా ఫతేహి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే పాజిటివ్ టాక్‌ను సంపాదించుకుంది. మరోవైపు విజయ్ సేతుపతి బాలీవుడ్, కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలలో వరుస సినిమాలతో శరవేగంగా దూసుకెళ్తున్నారు. 'ఏకే 64' లో అజిత్, విజయ్ సేతుపతి, రాఘవ లారెన్స్ ఒకే తెరపై కనిపిస్తే.. అది కేవలం కోలీవుడ్‌కే కాదు, పాన్ ఇండియా స్థాయిలోనే అత్యంత భారీ, క్రేజీ కాంబినేషన్ గా నిలుస్తుందని సినీ విశ్లేషకుల అభిప్రాయం.

# ఈషా విజయాన్ని అడ్డుకోలేరు: వంశీ నందిపాటి




"ఈషా' చిత్రానికి హైదరాబాద్‌లో 26 ప్రీమియర్స్ వేస్తే హౌస్‌ఫుల్ అయ్యాయి. మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. మౌత్ టాక్ బాగుంది. వసూళ్లు బాగున్నాయి. అయితే మా సినిమాని కొందరు టార్గెట్ చేసి, పెయిడ్ క్యాంపెయినింగ్ చేస్తున్నారు. ఒక మంచి సినిమా మీద ఇలా జరగడం దారుణం. ఎవరు ఎన్ని చేసినా మా సినిమా విజయాన్ని అడ్డుకోలేరు" అని వంశీ నందిపాటి పేర్కొన్నారు. త్రిగుణ్, అఖిల్‌రాజ్ హీరోలుగా, హెబ్బా పటేల్, సిరి హనుమంతు హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించిన ఈ సినిమాని వంశీ నందిపాటి, బన్నీ వాసు గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా దామోదర ప్రసాద్ మాట్లాడుతూ%-%"పాజిటివ్ రెస్పాన్స్ వస్తున్న మా సినిమాని కావాలని బ్యాడ్ చేయడం మంచిది కాదు. నా మూవీని డ్యామేజ్ చేసిన ఎవర్నీ వదలను" అన్నారు. "మా చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. అయితే సోషల్ మీడియాలో టార్గెట్ చేసి సినిమాను బ్యాడ్ చేస్తున్నారు" అన్నారు బన్నీ వాసు. నిర్మాత హేమ వెంకటేశ్వరరావు మాట్లాడారు.

# బిగ్‌బాస్ ఇనయ థ్రిల్లర్ మూవీ.. సెన్సార్ పూర్తి..!



హర్ష గంగవరపు, ఇనయ సుల్తానా, అనురూప్, లతా రెడ్డి నటించిన థ్రిల్లర్ మూవీ మదం. ఈ చిత్రానికి వంశీ మల్లా దర్శకత్వం వహించారు. ఏకైవా హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై సూర్య దేవర రవీంద్ర నాథ్, రమేష్ బాబు కోయ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా జనవరి 1న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రం తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ మూవీ ఏ సర్టిఫికేట్ మంజూరు చేసింది సెన్సార్ బోర్డ్. కాగా.. ఈ సినిమాకు కథ, సంభాషణలను రమేష్ బాబు కోయ అందించారు. ఈగల్ ఫేమ్ దేవ్‌జాండ్ సంగీతం అందించారు.

# తారక్ లో మార్పు సినిమా కోసమేనా?



గతకొన్ని రోజులుగా టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ అభిమానులు సోషల్ మీడియాలో చర్చల్లో మునిగిపోయారు. దానికి ప్రధాన కారణం ఆయన కొత్త లుక్! ఇటీవల తారక్ హాజరైన కొన్ని ఈవెంట్లలో ఆయన లుక్స్ వైరల్ అయ్యాయి. అందులో ఆయన చాలా సన్నగా కనిపించారు. దీనిని చూసి ఫ్యాన్స్? ఆశ్చర్యపోతూనే కొంత ఆందోళన కూడా వ్యక్తం చేశారు. చాలామంది సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో "ఎందుకు తారక్ ఇంత లీన్‌గా కనిపిస్తున్నారు?" "ఈ మార్పు సినిమా కోసమేనా?" అంటూ కామెంట్లు చేస్తున్నారు.ప్రస్తుతం తారక్ ప్రశాంత్?నీల్?తో ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా కోసం లుక్ మార్చుకుంటున్నారు. ఇందులో తారక్ లుక్‌పై ప్రశాంత్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తాజాగా అదిరే అప్డేట్ ఇచ్చారు. తారక్ లుక్?ను దగ్గరుండి డిజైన్ చేయించుకుంటున్నారు. దీనికి సంబంధించిన ఓ ఫొటోను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఇందులో ప్రశాంత్ పర్యవేక్షనలో డిజైనర్ తారక్ లుక్?ను ట్రిమ్ చేస్తున్నారు. అలాగే త్వరలోనే ఇంకో షెడ్యూల్ షురూ కానున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త పాత్రలో కనిపించనున్నారని సమాచారం. అతని స్టైలింగ్, బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్ ఈ సినిమాకే పరిమితమని టీమ్ చెబుతోంది. అభిమానులు కూడా ఇప్పుడు ఈ కొత్త లుక్ వెనక దాగి ఉన్న సర్‌ప్రైజ్ ఏమిటో తెలుసుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.